నమ్మకమైన
పాత దంపుడుబియ్యం మరబియ్యంనకు
శ్రీ రైస్ కంపెనీ
గవర్నరుపేట, విజయవాడ-2. ఫోన్ నెం.704

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

పంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మి జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ-2

శనివారం 19-5-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

అదనపుదచ్చి సేనలప్రయోగంవిరమిస్తేనే ఇండోనేషియన్ పైతిరిగిచర్చలు

దాని విమోచనకు ఉద్యమం ప్రారంభమైందని సమితిలోని ఇండొనీషియన్ ప్రతినిధి ప్రకటన

సమితి తాత్కాలిక ప్రధానకార్యదర్శితో చర్చ: హాలెండు ప్రధానివద్దనుంచి థాంట్‌కు లేఖ

ఐక్యరాజ్యసమితి, మే 19:

పశ్చిమఇరియన్ విమోచనాకికి ఉద్యమం ప్రారంభమైందని సమితిలో ఇండొనీషియా ప్రతినిధి సుకర్జో వీర్జో ప్రణూతో రాత్రి ఇక్కడ అన్నారు.

సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌ను ఏకాంతంగా కలుసుకొని మాట్లాడినమీదట పత్రికాప్రతినిధులతో సంభాషిస్తూ, డచ్చివారు సంప్రతింపులద్వారా సమరస పరిష్కారానికి సమ్మతించేవరకూ ఈ ఉద్యమం సాగుతుందని ఆయన అన్నారు.

ఇండొనీషియానుంచి పశ్చిమ ఇరియన్‌కు వాలంటీర్లను తీసుకువెళ్ళి దింపుతున్నమాట నిజమేనని ధృవపరుస్తూ, మళ్ళీ సంప్రతింపులు జరగాలంటే ముందు డచ్చివారు అక్కడికి అదనపు సేనలను పంపటం ఆపివేయాలని ఆయన అన్నారు.

దీనికిముందు సమితిలో హాలెండ్ ప్రతినిధి స్కుర్మాన్ శ్రీ థాంట్‌ను ఏకాంతంగా కలుసుకుని తమ ప్రధాని పంపిన ఒక లేఖను అందచేశారు.

ఆలేఖలోని అంశాలేమిటో తెలియలేదు. కాని పశ్చిమ ఇరియన్‌లో ఇండొనీషియా పారామాట్ దళాలు దురాక్రమణలనే నచ్చి ప్రధాని ఆ లేఖలో వ్రాసినట్లు తెలిసింది.

పశ్చిమ ఇరియన్ వేర్పాటుకు సంబంధించిన పరిణామాలను డచ్చిప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రధానకార్యదర్శికి తెలియజేస్తూ వుంది. శ్రీ స్కుర్మాన్ శ్రీ థాంట్‌ను కలుసుకోవటం ఈవారంలో ఇది రెండవసారి. శ్రీ ప్రణూతో కూడా మంగళవారంనాడు ఒకసారి శ్రీ థాంట్‌ను కలుసుకొన్నారు.

అమెరికా అభ్యర్థన

ఇండొనీషియా, హాలెండులు ఇరియన్ సమస్యగురించి తిరిగి సంప్రతింపులు ప్రారంభించాలని అమెరికా విదేశాంగశాఖ నేడు మళ్ళీకోరింది. ఈ ఉభయులను సమావేశపరచటమే అమెరికా ప్రస్తుతం ప్రధానంగా పెట్టుకున్న పనిఅనీ, వారు సమరపరిష్కారమార్గం కనుగొనగలరనే తమ ఆశఅనీ విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

సంకులసమరం కాదట: డచ్చి రక్షణశాఖ ప్రకటన

హేగ్, మే 18: పశ్చిమ ఇరియన్‌లో ఇండొనీషియా పారామాట్ సైనికులకూ, డచ్చిసేనలకూ 'సంకులసమరం' జరుగుతున్నదనేది సత్యదూరమని హాలెండ్ రక్షణశాఖ నేడు ప్రకటించింది.

ఫాక్ ఫాక్ పరిసరంలోనికి కారణ్యంలో సుమారు 150 మంది ఇండొనీషియా సైనికులు దిగారనీ, వారిని తరుమటానికే కేటాయించిన పారాట్రూపర్లు దీనిని 'సంకుల సమరం' అనటం అతిశయోక్తి అనీ రక్షణశాఖ ప్రతినిధి అన్నారు.

పశ్చిమఇరియన్ రాజధాని హోలాండియానుంచి డచ్చి సమాచారశాఖ పంపిన వర్తమానం ఈ విధంగా వుంది: ఇండొనీషియా పారామాట్ దళాలు గడచిన మూడువారాలలో వాలుగుచోట్ల దిగినట్లు తెలిసింది. ఆ నాలుగు ప్రదేశాలూ కూడా చొరరాని కీకారణ్య ప్రాంతాలలోవున్నాయి. ఇండొనీషియా దళాలు అటువంటిచోట్ల దిగాయంటే ఉన్నతస్థాయి శిక్షణ పొందాయన్నమాట.

ఇండొనీషియా విమర్శ

ఇండొనీషియా విమానాన్ని డచ్చివారు కూల్చివేసిన సంఘటనపై పశ్చిమ ఇరియన్ విమోచన కార్యకలాప నిర్వాహకాధిపతి మేజర్ జనరల్ అహ్మద్ జానీ విమర్శచేస్తూ, ఆసంఘటన దక్షిణ మొలుక్కాస్‌లోని సెరందీవి సమీపంలో జరిగిందనీ, దీనినిబట్టి ఇండొనీషియా భూభాగపు సమగ్రతను ఇక హాలెండు పరిగణించదని తేలుతోందనీ అన్నారు.

ఈ అభిప్రాయం చెల్లడించటానికి ముందు శ్రీ జానీ ఇండొనీషియా అధ్యక్షునితోనూ, విమానదళాధిపతితోనూ రెండుగంటలసేపు సమాలోచనలు జరిపారు. ఆవిమానం విమానదళానికి చెందిన రవాణా విమానమనీ, నిత్యవిధుల నిర్వర్తనలోనే ఆప్రాంతానికి వెళ్ళిందనీ ఇండొనీషియా సైనికాధికారి ఒకరు అన్నారు.

ఇండొనీషియా జాతీయ విమానసంస్థ 'గరుడ'ను విమానదళంలో రవాణావిభాగంగా మార్చివేశారు. దేశరక్షణ శక్తి పెంపొందటానికి ఇది తోడ్పడుతుందని విమానదళాధిపతి వైస్‌మార్షల్ ఒమార్ ధని అన్నారు.



కాశ్మీర్‌లో 10 రోజుల విశ్రాంతికోసం వెళ్ళిన ప్రధాని నెహ్రూకు పాలం విమానాశ్రయంలో కేంద్రమంత్రులు శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ జగ్జీవన్‌రామ్ ప్రభృతులు కీడ్కోలు ఇచ్చినప్పటి చిత్రం.

కృష్ణా-గోదావరీ సమస్యలను విడివిడిగా పరిశీలించాలి

లోక్‌సభలో రుద్రారెడ్డి ప్రభృతులు సూచన: గుల్జారీలాల్‌నందా నియామకంపై విమర్శ

న్యూఢిల్లీ, మే 18:

కృష్ణా గోదావరీ నదీజలాల వివాదంవల్ల ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించటానికిగాను రెండు నదులకు సంబంధించిన సమస్యలను విడివిడిగా పరిశీలించి పరిష్కరించాలని శ్రీ కె. ఎల్. రావు, ఈశ్వరరెడ్డి ప్రభృతులు (ఆంధ్ర-కాంగ్రెస్) నేటి లోక్‌సభా సమావేశంలో సూచించారు.

నీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖ పద్దులపై చర్చజరుగుతున్న సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ రావు కృష్ణా గోదావరీ నదీజలాల పంపిణీవిషయం విచారించడానికి కానూ గుల్జారీలాల్‌నందాను నియమించినందుకు తీవ్రంగా విమర్శించారు.

నేటి సమావేశంలో గ్రామీణప్రాంతాలనుండి ఎన్నికైనసభ్యులు గ్రామసీమలకు త్వరితగతిన విద్యుచ్ఛక్తి సరఫరాచేయాలని అభ్యర్థించారు.

చర్చ ప్రారంభిస్తూ, శ్రీ వై. ఈశ్వరరెడ్డి (ఆంధ్ర-కమ్యూనిస్టు) తృతీయ ప్రణాళికలో నీటిపారుదలలు, విద్యుచ్ఛక్తులకు అదనపు నిధులు కేటాయించాలని అభ్యర్థించారు. నీటిపారుదల అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవటానికి కృషిచేయాలని ఆయన అభ్యర్థించారు.

శ్రీ పి. యల్. నరసింహారెడ్డి (స్వతంత్రపార్టీ-ఆంధ్ర) ప్రసంగిస్తూ, అంతరాష్ట్రీయ నదీజలాల వివాదాలను పరిష్కరించటానికిగాను కేంద్రప్రభుత్వం కవిధరాష్ట్రాల ముఖ్యమంత్రుల విమానవేళాన్నిగానీ, లేక నీటిపారుదలశాఖల మంత్రుల సమావేశాన్నిగాని జరిపించాలని అభ్యర్థించారు.

సర్దార్ ఇక్బాల్ సింగ్ (పంజాబ్-కాంగ్రెస్) ప్రసంగిస్తూ చిన్న నీటి వనరుల పథకాలను కేంద్రప్రభుత్వం స్వీకరించాలని కోరారు.

శ్రీ వి. ప్రసాద్ (పి. ఎస్. పి-ఉత్తరప్రదేశ్): గంగానదిని నౌకాయానానికి వీలుగా అలహాబాద్ వరకూ పెడల్పు చేయాలని కోరారు.

కేంద్ర జల విద్యుత్ సంఘ మాజీ సభ్యుడైన శ్రీ కె.ఎల్. రావు తమ ప్రసంగంలో 15 సంవత్సరాలలో, అనుకున్నవిధంగా 480 లక్షల కిలోవాట్ల విద్యుదుత్పత్తి శక్తిని సమకూర్చుకోవటం సాధ్యమేనని, అయితే అందుకు ఒక పద్ధతి ప్రకారం నిరంతరకృషి చేయాలని అన్నారు. విద్యుదభివృద్ధి పథకానికి కావలసిన పరికరాలను యంత్రసామగ్రినీ దేశంలోని మూడు భారీవిద్యుత్ కర్మాగారాలలోను తయారుచేసుకోవాలని ఆయన అన్నారు.

విద్యుచ్ఛక్తి, విద్యుత్ పరికరాల పరిశ్రమల విషయాలలో వ్యవహరించటానికి ఒక ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటుచేయాలని శ్రీ రావు సూచించారు.

'ప్రాజెక్టులను మంజూరుచేసే విషయంలో కేంద్రప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలి. పది, పదిహేను సంవత్సరాలను ప్రాతిపదికగా స్వీకరించి ఈ పథకాలను మనం రూపొందించుకోవాలి. రానున్న కొద్ది సంవత్సరాలలో చేపట్టదలచిన పథకాలను వెంటనే మంజూరుచేయాలి. ఇందువల్ల ప్రాజెక్టు విషయంలో ముందు జరుగవలసిన పరిశీలనలు క్షుణ్ణంగా పూర్తి ప్రాథమిక ఏర్పాటు చేసుకోవటానికి అవకాశం ఉంటుంది' అని శ్రీ రావు అన్నారు.

కేంద్ర జలవిద్యుత్ సంఘం స్థాయి దిగజారిపోతున్న సూచనలు కనిపిస్తున్నాయనీ, అభివృద్ధి కార్యక్రమాల విషయంలో సలహాయిచ్చేందుకు కానూ నిపుణులైన ప్రఖ్యాతులైన ఇంజనీర్లతోనూ డిజైన్ ఇంజనీర్లతోనూ ఒకసంస్థనూ ఏర్పాటు చేయాలని శ్రీ రావుఅన్నారు.

చిన్ననాటి వనరుల పథకాలను కేంద్ర పరంచేయాలనే సూచనను ఆయన సమర్థించారు.

రాష్ట్రప్రభుత్వాలు ప్రారంభించిన బృహద్ నదీ పథకాల విషయంలో ఖర్చు 20 కోట్ల రూపాయలకు మించిన సందర్భాలలో ఆప్రాజెక్టులకు సహాయం చేయటానికిగాను కేంద్రబడ్జెట్‌లో కొంతమొత్తాన్ని కేటాయించాలనీ, అలా జరగని పక్షంలో పెద్దప్రాజెక్టులను చేపట్టిన రాష్ట్రాలకు మధ్యతరగతి ప్రాజెక్టులు ప్రారంభించటానికి చేతిలో ధనం వుండదనీ శ్రీ రావు అన్నారు.

వరదనియంత్రణ విషయం ప్రస్తావించి శ్రీ రావు వరదలవల్ల కలిగేసమస్యలను పెరుగుకొని ముందుగానే తగుసహాయం చేయటానికి పన్నద్ధంగాఉండే విధంగా ఒకసంస్థను ప్రభుత్వం ఏర్పాటుచేయాలని సూచించారు.

నేటి సమావేశం చర్చ పూర్తికాకుండానే వాయిదా పడింది. చర్చ తిరిగి సోమవారంనాడు ఆరంభ మౌతుంది.

6 లక్షల పెట్టుబడితో ఆరుకంపెనీల నమోదు

హైదరాబాద్ మే 18: 1962 ఏప్రిల్‌లో రు 6,85,000 ల పెట్టుబడితో ఆరుకంపెనీలు నమోదు అయినాయి. నిజానికి కాలంలో ఒక పబ్లిక్ కంపెనీ ఒకప్రయివేటుకంపెనీ లిక్విడేషన్‌లోకి వెళ్ళాయి, రెండు ప్రయివేటు కంపెనీలను రిజిస్టరునుండి తొలగించారు. ప్రయివేటు కంపెనీగా మారినందున ఒక పబ్లిక్ కంపెనీ పేరు మారింది.

కమ్యూనిస్టుల జోక్యం లేకపోతే...

ఆగ్నేయాసియా సమస్యల శీఘ్రపరిష్కారం: క్రుశ్చేవ్‌కు రస్క్ జవాబు

వాషింగ్టన్, మే 19:

సోవియెట్ రష్యా, ఇతర కమ్యూనిస్టుదేశాలు ఆగ్నేయ ఆసియారాజ్యాల వ్యవహారాలలో కాలుపెట్టక, వాటి సంగతిని అవి చూచుకోనిచ్చినట్లయితే ఆ రాజ్యాల చిక్కులు శీఘ్రంగా తొలగిపోగలవని, అమెరికా దళాలు అచ్చటనుంచి తరలిపోవ వీలవుతుందని విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ఆగ్నేయ ఆసియానుంచి అమెరికన్ దళాలను తన్నివేయ గలరని సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ చేసిన విమర్శ గురించి ప్రస్తావించి అది ఎన్నటికీ జరగనిపని అని శ్రీ డీన్‌రస్క్ జవాబిచ్చారు.

థాయ్‌లెండ్‌కు అమెరికా నావికాదళాలను పంప నిర్ణయించడం "అవివేకమ"ని శ్రీ క్రుశ్చేవ్ బల్గేరియాలో చేసిన ప్రసంగం గురించి ఒక విలేకరి శ్రీ రస్క్‌ను అడిగారు. "అమెరికనులు ఆక్రమం చేసుకోలేగా కాబట్టి పది చోట్ల అక్కడే తిష్ట వేసుకొని వుండగలరు. కాని ఎప్పటికైనా వారిని తన్ని పంపించడంటుకు జరగి తీరుతుంది" అని కూడా శ్రీ క్రుశ్చేవ్ అన్నట్లు విలేకరి జ్ఞాపకపరిచారు.

అమెరికా సేనలు థాయ్‌లాండ్‌నుంచి వెళ్ళిపోవటం జరుగుతుందని శ్రీ డీన్ రస్క్ జవాబిచ్చి ఇంకా యిలా పేర్కొన్నారు:

"ఆగ్నేయ ఆసియా రాజ్యాలు నిజంగా స్వాతంత్ర్యం అనుభవిస్తున్నట్టివి. వారి స్వాతంత్ర్యం కాపాడితీరవలసిందే మా అభిమతం, ఆకాంక్ష. అసలు ప్రస్తుత సమస్యే ఇది కదా!

"సోవియెట్ రష్యా, ఇతర కమ్యూనిస్టు ప్రభుత్వాలు ఆగ్నేయ ఆసియా రాజ్యాలను తమ వ్యవహారాలు తామే చూచుకొనేటట్లు చేసేటట్లయితే అన్ని సమస్యలు సులభంగా పరిష్కారం కాగలవు. ఏ సమయ త్వరగా అచ్చటి నుంచి తరలిపోగలము.

అమెరికా సేనల తిరోగమనం తథ్యం

సయాం ప్రజలే పంపివేయ గలరని క్రుశ్చేవ్

బిన్నావా (బల్గేరియా), మే 18: ఉత్తర బల్గేరియాలోని బిన్నావా గ్రామంలో 3000 మంది సమష్టి వ్యవసాయక్షేత్ర కార్మికుల సమావేశంలో సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ ప్రసంగిస్తూ థాయ్‌లెండ్‌కు అమెరికా అదనపు దళాలనుపంప కూడదే నిర్ణయించడం విజ్ఞత, వివేకవంతమూ కాబోదన్నారు. 15 సంవత్సరాలపాటు అమెరికనులు అక్కడ పోరాటం సల్పినా తుదకు వారిని థాయ్‌లెండ్ నుంచి తరమ కొట్టడం తథ్యమన్నారు.

స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్న థాయ్‌లెండ్ ప్రజలు అమెరికా సైన్యాల ఆగమనంతో రెచ్చి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తారన్నారు.

థాయ్‌లెండ్ విదేశాంగమంత్రి అమెరికా విదేశాంగమంత్రి చేసుకున్నట్లు వెలువడిన ప్రకటన ప్రస్తావించి ప్రజాప్రతినిధికారని, పార్లమెంటు వశేషం వున్నవారిచే నామినేట్ చేయబడినట్టి వ్యక్తి అని, ఆయనను అధికారి తెల్పినవారు ప్రజాప్రతినిధులకు అమెరికా సహాయంపైనే గంపెడాశ పెట్టుకొనివుంటారని చెప్పారు.

"మంత్రి ఒక ఒడంబడికపై సంతకాలు చెయ్యవచ్చు. కాని ప్రజలు దానిని మార్చివేయగలరు" అని శ్రీ క్రుశ్చేవ్ గట్టిగా పలికారు.

లావోస్ ప్రజలన్నా, థాయ్‌లెండ్ ప్రజలన్నా గడగడలాడుతుంది కాబట్టే అమెరికా నౌకాదళాలను పంపుకోవలసి వచ్చిందని ఎత్తిపొడిచారు.

"సీటో"కు అమెరికా అభ్యర్థన

బ్యాంగ్‌కాక్, మే 18: థాయ్‌లెండ్‌కు సాయుధదళాలు పంపవలసిందని ఆగ్నేయఆసియా రక్షణ వ్యవస్థలోని ఇతర రాజ్యాలకు అమెరికా విజ్ఞప్తి తిరిగి విజ్ఞప్తి చేసింది. అమెరికా దళాల మద్దతుతో తన సైన్యం లావోస్‌నుంచి కమ్యూనిస్టులను ముట్టడిని ఎదుర్కొన్నగలుగుతుందని థాయ్‌లెండ్ ప్రధాన మార్షల్ సారిట్ థానారాట్ అభిప్రాయపడుతున్నట్లు తెలియవచ్చింది.

"సీటో"లోని భిన్నస్వభావ తక్కిన రాజ్యాలు లాంఛనంగా దళాలు పంపేందుకు సంసిద్ధతను తెలియపరచినవని, వాటికి ధన్యవాదాలర్పించడం కూడా జరిగిందని ప్రధాని తెలియజేశారు.

(బిటన్‌కు కాని, మరే "సీటో"రాజ్యానికికాని సైనిక సహాయ విజ్ఞప్తిని పంపలేదని విదేశాంగశాఖవర్గాలు వెల్లడించినవి.

అమెరికానుకూడా థాయ్‌లెండ్ కోరలేదని. అమెరికాయే నౌకాదళాన్ని పంపగలమని సూచిస్తే సరేఅన్నామని అని తెలియజేసినవి.

లావోస్ సరిహద్దులలో స్వల్పసంఘర్షణలు జరుగుతూనే వున్నవనీ, తీవ్రపరిస్థితి ఇంకా తొలగిపోలేదని అమెరికా సేనాని జనరల్ హార్డింగ్ అన్నారు.

లావోస్ దళాలకు ఆయుధాలు అమెరికా కృషి

మూడవ పక్షానికి వాయవ్య లావోస్ మే 18: ఈ మాసారంభంలో ఉత్తర లావోస్‌లో కమ్యూనిస్టు అభిమాన పాథెట్ లావోదళాలు చొచ్చుకువచ్చిన ఫలితంగా పదారీ అ లావోస్ ప్రభుత్వ సైనికులు మరుండికి తిరిగి ఆయుధాలిచ్చినికిపంపే కార్యక్రమం పైంది.

వీరిని థాయ్‌లెండ్‌నుంచి లోని ప్రభుత్వ స్థావరాలకు లలో పంపివేసినట్లు అమెరికా వర్గాలు తెలియజేసినవి.

పాక్ రాజ్యాంగం క్రింద ఆర్థిక న్యాయమంత్రుల నియామకం

జూన్ 8న బడ్జెట్ సమావేశం ప్రారంభంకాగలదని ఆయూబ్ వెల్లడి

రావల్పిండి, మే 18: జూన్ 8వ తేదీన అమలులోకివచ్చే పాకిస్తాన్ నూతన రాజ్యాంగం క్రింద పాక్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్‌ఖాన్ నేడు తమ ఆర్థిక న్యాయశాఖామంత్రుల పేర్లను ప్రకటించారు.

ఈ నియామకాల ననుసరించి ప్రస్తుత ఆర్థికమంత్రి శ్రీ అబ్దుల్ క్వాదిర్ ఇక ముందుకూడ ఆర్థికమంత్రిగా ఉంటారు. పాకిస్తాన్ మాజీ ప్రధాని న్యాయమూర్తి శ్రీ మహమ్మద్ మునీర్ న్యాయశాఖ మంత్రిగా వ్యవహరిస్తారు.

నేటి సాయంత్రం పాక్ ప్రజలనుద్దేశించి రేడియోలో ప్రసంగిస్తూ శ్రీ ఆయూబ్‌ఖాన్ పాక్ జాతీయ శాసనసభ ప్రథమ సమావేశం జూన్ 8వ తేదీన ప్రారంభం కాబోతున్నదనీ, ప్రథమ సమావేశం బడ్జెట్ సమావేశం కావటం వల్ల ఆ సమావేశంలో ప్రముఖ పాత్ర నిర్వహించవలసిన న్యాయ ఆర్థికశాఖ మంత్రులను ముందుగా నియమించవలసి వచ్చిందనీ అన్నారు.

కొత్తమంత్రి మండలిలో తూర్పు, పశ్చిమపాకిస్తాన్‌లకు సమాన ప్రాతినిధ్యం ఉండగలదని శ్రీ ఆయూబ్ ఖాన్ అన్నారు. ప్రత్యేక నిపుణులతో అవసరమున్న శాఖలకుతప్ప విడచి మిగిలిన శాఖల మంత్రులను ఎన్నికలలో నెగ్గినవారినుంచే ఎన్నిక చేయటానికి కృషి చేయగలమనీ, అయితే రాజ్యాంగాన్ని అనుసరించి "నిష్పక్షపాత సభ్యులనుండి మంత్రులను నియమించాలనే నిర్బంధం ఏమీలేదనీ అన్నారు.

శాసనసభలో కానీ వెలుపల కానీ ఇక ముందుకూడ రాజకీయపక్షాలు ఉండబోవని శ్రీ ఆయూబ్ వెల్లడించారు. ఇప్పుడున్న న్యాయశాస్త్రాన్ననుసరించి రాజకీయ పక్షాల నిర్మాణం, వాటిపై ఆజమాయిషీ అన్న ప్రశ్నలు, ఆ విషయంలో శాసనం చేయటానికి శాసన సభ నిర్ణయిస్తే తప్ప, ఉత్పన్నంకావని ఆయన అన్నారు.

అయితే శాసనసభలని వ్యక్తులలో సమాన అభిప్రాయాలూ దృక్పథాలూ కలవారు ఒకవర్గంగా రూపొందటం అతి సహజమనీ, అయితే అలా ఏర్పడిన వర్గాలు జాతీయ ప్రాపంచిక దృక్పథాలు కలవేకాని వ్యక్తిగత జాతి,కులమత ప్రాతిపదికపై రూపొందబోవనీ అధ్యక్షుడు ఆశించారు.

కాశ్మీర్ సమస్యపై జూన్ ఆఖరున మండలి చర్చ జరపాలి

—అధ్యక్షునికి శ్రీ ఝా లేఖ

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), మే 19:

కాశ్మీర్ పై చర్చకు భద్రతామండలి ఇక సమావేశాలు జరుపనవసరం లేదనివిశదపరుస్తూ, ఒక వేళ అట్టి సమావేశం అనివార్యమేఅయి 'జూన్‌సామాసాంతంలో ఏర్పాటు చేయదగునని సూచిస్తూ సమితిలో భారత శాశ్వత ప్రతినిధి శ్రీ సి. ఎస్. ఝా భద్రతామండలి అధ్యక్షునికి లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది.

కాశ్మీర్ పై చర్చకు మండలి మే 28 న సమావేశం కాబోతున్నది.

భారత్ నుంచి ప్రమాదం వున్నదన్న పాకిస్తాన్ ఆరోపణ నిరాధారమని తేలిపోయినప్పుడు కాశ్మీర్ పై చర్చకు అగత్యంలేదని శ్రీ ఝా విశదపరిచారు.

పాకిస్తాన్ దుష్ప్రచారం తూర్పు పాకిస్తాన్‌లో మైనారిటీవర్గాల సమూహభద్రకు దారితీసిన సంగతికూడా శ్రీ ఝా జ్ఞాపకపరిచారు.

జూన్ మాసాంతంలోగా శ్రీ కృష్ణమీనన్ న్యూయార్కుకు రావడం శ్రేయస్కరమని శ్రీ ఝా తనలేఖలో విశదపరచినట్లు తెలుస్తున్నది.

భారత్‌లో హెలికాప్టర్ విమానాల తయారీ

ఫ్రెంచి సంస్థతో సంప్రతింపులు: లోక్‌సభలో మీనన్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 18: భారత్‌లో హెలికాప్టర్ విమానాలను తయారుచేసే లైసెన్సు ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకై ఫ్రాన్సుకు చెందిన "సుద్-ఎవియేషన్"తో సంప్రతింపులు జరుగుతున్నవని రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ ఇంద్రజిత్ గుప్తాకు సమాధానమిస్తూ జాగ్రత్తగా పరిశీలించిన తరువాతనే 'సుద్-ఎవియేషన్'వారి హెలికాప్టర్ విమానాలు, మనకు అవసరమైన కొన్నిపనులకు, ఉపయోగాలకు తగినవని భారతప్రభుత్వము తెలుసుకున్నదని శ్రీ మీనన్ చెప్పారు.

100 హెలికాప్టర్లను కొనటమే ఒప్పందపు ముఖ్యమైన విషయం నిజమేనా? అని శ్రీ గుప్తా అడుగగా, 'కాదు' అని మీనన్ చెప్పారు.

మనదేశానికి ఎన్ని హెలికాప్టర్ విమానాలు అవసరమైనదీ ప్రభుత్వం అంచనా వేసిందా? అని శ్రీ హరీ విష్ణు కామత్ అడుగగా, దేశంలో హెలికాప్టర్ల తయారుచేయటం ప్రారంభించినప్పుడు, మనకు కావలసిన వన్నే మనము తయారుచేస్తామని రక్షణ మంత్రి చెప్పారు.

మనవాళ్లు... బాగు

అదికాదు రాధా-సిగరెట్లల్లో క్రిములుండవ్ - అకలు వాటిలోకి రావు."
"వాటిమన్న జ్ఞానం మీకున్నా బావున్ను-

మంచినీటి బావులు

హైదరాబాద్ పరిషత్ స్థాయి సంఘం ఘనఘారు

హైదరాబాద్, మే 18: హైదరాబాద్ జిల్లా పరిషత్ స్థాయిసంఘం నేడు సమీక్షించి 1961-62 సంవత్సరంలోనూ మంచినీటి బావుల త్రవ్వకము కార్యక్రమమును మంజూరు చేశారు. రు 4,05,00 లు ఖర్చు అయ్యే 124 మంచినీటి బావుల త్రవ్వకము ప్రారంభమైంది. మంచినీటి బావులకుమాత్రము వినియోగించాలనే నిర్దుష్టమైన వుత్తర్వులతో ప్రభుత్వము రు 1,97,160 లు విడుదల చేశారు.

నీటికొరతఎక్కువగావున్న ప్రాంతాలోను, త్రవ్వకములో బండపడ్డచోట 125 మంచినీటి బావులను దింపుటకు మంజూరు ఇప్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణమునకు రు 8 లక్షలు మంజూరు చేశారు.

మనదేశానికి ఎన్ని హెలికాప్టర్ విమానాలు అవసరమైనదీ ప్రభుత్వం అంచనా వేసిందా? అని శ్రీ హరీ విష్ణు కామత్ అడుగగా, దేశంలో హెలికాప్టర్ల తయారుచేయటం ప్రారంభించినప్పుడు, మనకు కావలసిన వన్నే మనము తయారుచేస్తామని రక్షణ మంత్రి చెప్పారు.

జిల్లా పరిషత్ - కర్నూలు

అర్హత కలిగిన అభ్యర్థులనుండి మాత్రమే ఈ క్రింద ఖాళీలు కర్నూలుజిల్లా జిల్లా పరిషత్, మరియు పంచాయితీ సమితులందు భర్తీ చేయుటకు 1-6-62 లేదీవరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. తెలియపర్చినప్పుడు అభ్యర్థులు జిల్లా సెలెక్షన్ కమిటీ, జిల్లా పరిషత్తు ఆఫీసు, కర్నూలుకు స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకు వచ్చుటకు సిద్ధముగా యుండవలెను. ఎన్నుకొనబడిన అభ్యర్థులు అవసరమైనప్పుడు ఏడో పైనను నిర్ణయించబడిన ట్రైనింగు పొందవలెను. దరఖాస్తులు తెల్లకాగితముపై ఈ క్రింది వివరాలతో పంపవలయును.

(1) అభ్యర్థి పూర్తి పేరు (2) తండ్రిపేరు (3) ప్రస్తుత చిరునామా (4) శాశ్వత చిరునామా (5) స్థలము పుట్టిన తేది (6) విద్యార్హతలు: (అభ్యర్థి యల్.టి. ఖాళీకావలో, ఎం.ఎ., బి.ఎ., బి.యస్.సి., బి.టి. లేక బి.ఇడి; కోర్సులలో తీసుకున్న ముఖ్యసబ్జెక్టు మరియు హస్కీడియరీ సబ్జెక్టు తెలియబర్చవలెను) (7) దరఖాస్తు పెట్టిన ఖాళీ పేరు; (8) అభ్యర్థి ఐనకు ఐదు సంవత్సరములనుండి ఒక సంస్థకు అధికముగా యున్న స్థలము పూర్తి చిరునామా. (9) ఇంతకు క్రింం పనిచేసిన వివరములు (10) కర్నూలు జిల్లా పరిషత్తు జనరల్ ఫండునకు కట్టిన చెలానా నెంబరు మరియు ఫీజు కట్టిన ట్రెజరీ పేరు (11) అభ్యర్థి జాతి వివరములు (షెడ్యూలు జాతి, షెడ్యూలు తెగ, వెనుకబడిన జాతులు లేక యితర జాతులు వివరంగా తెలియచేయవలెను.)

".....ఎన్నుకొనుటకు దరఖాస్తులు" అని కవరుపై వ్రాసి, సెక్రటరీ జిల్లా పరిషత్, కర్నూలునకు పంపవలెను. ఎలెక్టుచేసిన అభ్యర్థులు మెడికల్ కాలీలు మాత్రమే జతపర్చవలెను. విద్యార్హతలు, వయస్సు మరియు యితర వివరములు వివరముగా క్రింద వివరించిన ఖాళీలకు ఎదురుగా యివ్వబడినవి.

ప్రతి అభ్యర్థి రూ. 5/- ఫీజు చెలానురూపేణా కర్నూలుజిల్లాలోగల స్టేట్ బ్యాంకులోగాని, ట్రెజరీలోగాని "కర్నూలు జిల్లా జనరల్ ఫండు", ఖాతాకు జమకట్టి, పొందిన రశీదును దరఖాస్తుతో పంపవలెను. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కర్నూలులో యిచ్చునట్లైన పోస్టల్ ఆర్డర్లు, బ్యాంకు డ్రాఫ్టులు కట్టవచ్చును. మనియార్డరు ద్వారాగాని, పోస్టలు స్టాంపుద్వారాగాని యితరత్రా డబ్బు చెల్లించిన స్వీకరింపబడవు. షెడ్యూల్డు కులము, జాతులవారు, వెనుకబడిన తరగతులవారు, పర్టివ పర్టిఫికేటును రెవన్యూతహశీలుదారుగాని, ఇండిపెండెంటు డిప్యూటీతహశీలుదారుగాని యిచ్చిన ఫీసుమినహాయింపు సవరములు లేదు. తెలియపర్చిన అర్హతలులేని అభ్యర్థులు దరఖాస్తుచేయ నవసరములేదు. పై వివరించిన మరతులకు లోబడిన దరఖాస్తులు లేనియెడల స్వీకరింపబడవు. ప్రభుత్వములోగాని, లోకల్ బాడీలోగాని యితర మేనేజిమెంటులలోగాని పనిచేస్తున్న అభ్యర్థులు వారి వారి ఆఫీసర్ద్వారా దరఖాస్తులు తగు చలానా లేక బ్యాంక్ డ్రాఫ్టుతో పంపవలెను. ఎట్టి పరిస్థితులలోను కట్టిన రుసుము తిరిగి యివ్వబడదు.

వయఃపరిమితి షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు మరియు వెనుకబడిన అభ్యర్థులకు 5సం॥ సడలింపబడును. అభ్యర్థులు జిల్లా సెలెక్షన్ కమిటీ కర్నూలు వారి ఎదుట స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకై హాజరుకావలెను.

1961 సం॥ లోయర్ డివిజన్ గుమాస్తా ఖాళీలకు దరఖాస్తుచేసిన అభ్యర్థులు యీ సంవత్సరము దరఖాస్తుచేయ నవసరములేదు. ఎందుకనగా వారి విషయము యీ సంవత్సరము సదరుఖాళీలకు దరఖాస్తుచేసినవారితో ఆలోచింపబడును.

వరుస నెం.	ఉద్యోగము పేరు	భర్తీ చేయుటకు గల ఖాళీల సంఖ్య	ఇతరవిధముగ తెలియ పర్చిన రీతిగ మామూలు కరువు భత్యముతోపాటు జీతము	వయసు 1-5-1962 నాటికి	ఖాళీలకు కావలసిన విద్యార్హతలు
1	2	3	4	5	6
1.	లోయర్ డివిజన్ గుమాస్తాలు	35	50-3-92-4-120	18 సం॥ దాటి 25 సం॥ దాటకుండా వుండవలెను.	యస్.యస్.ఎల్.సి. పరీక్ష పాసయి యూనివర్శిటీ కోర్సు చదువుటకు అర్హత కలిగి యుండవలెను. లేక దానితో సమానమగు అర్హత. పూర్వ అనుభవము గల అభ్యర్థులకు ప్రాధాన్యత.
2.	టైపిస్టులు	10	—డిటో—	—డిటో—	యస్.యస్.ఎల్.సి. పరీక్ష పాసయి యూనివర్శిటీకోర్సు చదువుటకు అర్హత కలిగి, లేక దానికి సమానమగు అర్హతతో అనుభవముండి, టైపురైటింగ్ లో హైయర్ ప్యాసు కావలెను.
3.	యల్.టి. అసిస్టెంట్లు (లెక్కలు)	65	90-4-110-5-155-7½-200	18-30 సం॥ మధ్య	బి.ఎ. లెక్కలు ముఖ్యసబ్జెక్టుగా యుండి-బి.ఇడి లేక బి. టి. యుండవలెను.
4.	యల్.టి. అసిస్టెంట్లు కన్నడ మీడియం	2	—డిటో—	—డిటో—	—డిటో—
5.	యల్.టి. అసిస్టెంట్లు (తెలుగు)	56	—డిటో—	—డిటో—	బి.ఎ లేక బి.యస్.సి.మరియు బి.ఇడిలేక బి.టి.
6.	యల్.టి. అసిస్టెంట్లు (హోమల్ సైన్సు)	32	—డిటో—	—డిటో—	బి.ఎ. (చరిత్ర లేక ఎకనామిక్సు) మరియు బి.ఇడి లేక బి.టి.
7.	యల్.టి. అసిస్టెంట్లు (హోమ్ యల్ కన్నడ మీడియం)	2	—డిటో—	—డిటో—	బి.ఎ. లేక బి.యస్.సి కన్నడ మీడియంతో మరియు బి.ఇడి లేక బి.టి.
8.	యల్.టి. అసిస్టెంట్లు (ఉర్దూ జనరల్ సైన్సు)	1	—డిటో—	—డిటో—	బి.ఎ లేక బి.యస్.సి. ఉర్దూ మీడియంతో, మరియు బి.ఇడి లేక బి.టి.
9.	యల్.టి. అసిస్టెంట్లు (i) (ఉర్దూ) హోమల్ (ii) —డిటో— సైన్సు	1 1	—డిటో— —డిటో—	—డిటో— —డిటో—	—డిటో— —డిటో—
10.	సెకండరీ గ్రేడు లేక సీనియర్ లేక్ టీచర్లు (తెలుగు మీడియం)	40	50-3-92-4-120	—డిటో—	సెకండ్రీగ్రేడు ట్రైనింగు, లేక సీనియర్ లేక్ తెలుగు.
11.	సెకండరీ గ్రేడు లేక సీనియర్ లేక్ టీచర్లు (ఉర్దూ మీడియం)	2	—డిటో—	—డిటో—	సెకండ్రీగ్రేడు ట్రెయినింగు లేక సీనియర్ లేక్ ఉర్దూ మీడియం
12.	ప్రొఫెషనల్ ఇన్స్ట్రక్టర్లు (ఎలిమెంటరీ స్కూల్ డ్రాయింగ్)	20	41-2-65-లేక 35 రూ॥ ఫిక్స్డ్	—డిటో—	డ్రాయింగులో హైయర్ గ్రేడు డిప్లొమా.
13.	జూనియర్ ఎలిమెంటరీ స్కూలు టీచర్లు (i) లేక్ లేక ఎలిమెంటరీ గ్రేడు (తెలుగు)	150	35-1-40-2-60	—డిటో—	III ఫారము మరియు టి.టి.సి. హైయర్ గ్రేడు తెలుగు మీడియంతో.
	(ii) లేక్ లేక ఎలిమెంటరీ గ్రేడు(ఉర్దు)	10	—డిటో—	—డిటో—	III ఫారము మరియు టి.టి.సి ఉర్దూ మీడియంతో హైయర్ గ్రేడు.
	(iii) లేక్ లేక ఎలిమెంటరీ గ్రేడు(కన్నడం)	10	—డిటో—	—డిటో—	III ఫారం మరియు టి.టి.సి. కన్నడ మీడియంతో హైయర్ గ్రేడు.
14.	తెలుగు పండితులు (గ్రేడు I)	10	90-4-110-5-155-7½-200	—డిటో—	భాషాప్రవీణ లేక విద్వాన్ ఫైనల్ మరియు యస్.యస్.యల్.సి. లేక దానితో సమానమైన అర్హత మరియు పండితులు ట్రెయినింగు లేక సెకండరీగ్రేడు ట్రెయినింగు.
15.	తెలుగు పండితులు (గ్రేడు II)	146	45-2-55-8-100-4-120	—డిటో—	భాషాప్రవీణ లేక విద్వాన్ ఫైనలు మరియు III ఫారం లేక దానితో సమానమైన అర్హత. పండితులు ట్రెయినింగు లేక సెకండ్రీగ్రేడు ట్రైనింగు లేక హైయర్ గ్రేడు ట్రైనింగు. ప్రచారక డిప్లొమా.
16.	హిందీ పండితులు (గ్రేడు II)	77	—డిటో—	—డిటో—	
17.	కన్నడ పండితులు	4	—డిటో—	—డిటో—	భాషాప్రవీణ లేక విద్వాన్ ఫైనల్. కన్నడ మీడియం.
18.	ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు	62	—డిటో—	—డిటో—	ఫిజికల్ ఎడ్యూకేషన్ డిప్లొమా గలవారు. (హైయర్ లేక లోయర్.)
19.	డ్రాయింగు మాస్టర్లు	112	—డిటో—	—డిటో—	ఫ్రీహాండు ఆర్టులైన్ మరియు మోడల్ డ్రాయింగ్. (హైయర్) మరియు టెక్నికల్ టీచర్ల సర్టిఫికేటు మరియు ఎస్.ఎస్.ఎల్.సి.
20.	సివింగ్ ఇన్స్ట్రక్టర్లు	32	—డిటో—	—డిటో—	ఎలిమెంటరీ గ్రేడు ట్రెయినింగు III ఫారం లేక VIII క్లాసు మరియు ప్రభుత్వ టెక్నికల్ టీచర్సు సర్టిఫికేటు ప్యాసు కావలెను. (సివింగ్ లో లోయర్ గ్రేడు).
21.	మ్యూస్యుయల్ ట్రైనింగు ఇన్స్ట్రక్టర్లు (మూసుపని)	51	—డిటో—	—డిటో—	ఎస్.ఎస్.ఎల్.సి. పూర్తిచేసి మరియు కర్ర పనిలో టెక్నికల్ టీచర్సు సర్టిఫికేటు. (హైయర్ గ్రేడు).
22.	టెయిలరింగ్ ఇన్స్ట్రక్టర్లు	9	—డిటో—	—డిటో—	ఎస్.ఎస్.ఎల్.సి పూర్తిచేసి మరియు ట్రైనింగులో డిప్లొమా మరియు టి.టి.సి(హైయర్)
23.	మ్యూజిక్ టీచర్లు	7	—డిటో—	—డిటో—	మద్రాసు విశ్వవిద్యాలయం మ్యూజిక్ డిప్లొమా లేక అన్నామలై విశ్వవిద్యాలయం సంగీత భూషణ బిరుదు మరియు టి.టి.సి. హైయర్ గ్రేడు మరియు III ఫారం ప్యాసై వుండవలెను.
23.A	లైబ్రేరియనులు	5	41-2-65	—డిటో—	ఎస్.ఎస్.ఎల్.సి పూర్తిచేసి యుండవలెను.
24.	రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లు	18	సబ్సిడీ రు. 90 అలవెన్సు లేకుండా ఫిక్స్డ్	—డిటో—	ఎల్.ఎం.పి., జి.సి.పి.యం., ఎల్.పి.ఎం., లేక బి. క్లాసు ఇన్స్టిట్యూట్ ట్రెయినింగు
25.	మెటర్నిటీ అసిస్టెంట్లు (i) ఎల్. ఎఫ్. డిస్పెన్సరీలు	3	41-2-61-3-85	—డిటో—	నుర్తింపబడిన సంస్థలో మిడ్ వైఫరీ ట్రెయినింగు.
	(ii) రూరల్ డిస్పెన్సరీలు	4	అలవెన్సుతో సబ్సిడీ రు. 80 ఫిక్స్డ్	—డిటో—	—డిటో—
26.	మేల్ నర్సింగ్ అర్డర్లీస్	2	26-1-60	—డిటో—	V క్లాసుపాసయి గుర్తింపబడిన ఆస్పత్రిలో ట్రెయినింగు కల్గియుండవలెను.
27.	ఫీమేల్ నర్సింగ్ అర్డర్లీస్	4	26-1-60	—డిటో—	—డిటో—
28.	జీప్ డ్రైవర్లు	5	41-2-65	—డిటో—	మోటరు వెహికల్ ఆక్టు 1939 క్రింద మోటారు వెహికల్ డ్రైవు చేయుటకై లైసెంసు కల్గి యుండవలెను. రెండు సంవత్సరము మోటారు నడుపుటలో అనుభవము తప్పక యుండవలెను.
29.	విలేజీలెవల్ వర్కర్లు	30	50-3-92-4-120	18-25 సం॥ మధ్య	ఎస్.ఎస్.ఎల్.సి ప్యాసయి వుండవలెను.
30.	గ్రామసేవికాస్ (స్త్రీలు మాత్రమే)	20	—డిటో—	—డిటో—	ఎస్.ఎస్.ఎల్.సి. ప్యాసు లేక III ఫారం వుండి చేతిపనులలో ట్రెయినింగు కల్గి యుండవలెను.
31.	అగ్రికల్చరల్ ఇన్స్ట్రక్టర్స్	3	ప్రభుత్వముచే నిర్ణయించబడినట్లు		బి.ఎస్.సి.(అగ్రికల్చర్) బి.ఎస్.సి పర్టిఫికేటు లేనిచో హైయర్ పర్టిఫికేటు గలవారు.

సెక్రటరీ, జిల్లా పరిషత్తు, కర్నూలు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

ఎం. బి; బి. ఎస్. ఫలితాలు

వాల్తేరు, మే 16 : 1962 ఏప్రిల్‌లో జరిగిన మొదటి, రెండవ ఆరు ఏడాది ఎం. బి. బి. ఎస్. డిగ్రీ పరీక్షలలో క్రింది నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

ఫస్ట్ ఎం. బి. బి. ఎస్. (ఓల్డు రెగ్యులేషన్స్)

పార్టు 1 : అర్బనిక్, ఫిజికల్ కెమిస్ట్రీ :—
398 399 401 02 03 04 05 06 07 08 09 10 11 12 13 15 16 17 18 19 20 23 24 25 26 27 28 29 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 46 47 48 49 50 51 52 53 54 55 56 59 60 61 62 63 64 65 66 67 68 69 70 71 72 74 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 90 91 92 94 96 97 98 99 500 01 02 03 04 05 06 07 08 09 10 11 12 13 14 15 17 18 19 21 22 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 39 40 41 42 43 44 734 37 38 40 41 42 43 44 45 46 47 49 50 51 52 53 54 55 57 58 61 63 64 67 68 69 70 71 73 76 77 79 80 81 82 83 84 85 87 88 89 91 92 93 94 96 97 98 99 800 01 02 03 05 06 07 11 12 13 14 15 16 17 18 19 20 21 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 39 40 41 42 43 44 45 46 47 48 49 1029 30 31 32 33 34 35 38 39 40 41 42 43 44 45 47 48 50 51 52 53 54 55 56 57 58 61 64 65 66 67 68 69 71 74 75 76 77 78 79 80 81 82 83 84 85 89 90 91 92 94 95 96 97 98 1100 01 04 05 06 07 08 09 10 11 12 13 15 18 19 20 21 22 23 25 26 29 30 31 32 34 35 36 38 39 40 41 42 43 44 45 46 47 49 50 51 52 54 55 57 58 60 63 64 65 66 67 68 69 72 73 75 మరియు 76. 756 759 765 766 774 మరియు 822 నెంబర్లు గల విద్యార్థుల ఫలితాలు తరువాత ప్రకటింపబడును.

పార్టు—2

ఫస్టు క్లాసు : 617 1189 1217 మరియు 1260.

సెకండ్ క్లాస్ : 546 51 54 58 59 61 62 67 71 76 77 78 81 82 83 84 85 89 90 91 92 93 96 97 602 04 05 07 10 15 16 18 620 21 30 32 34 35 41 42 46 48 50 52 54 57 58 59 60 62 63 64 68 69 71 72 73 74 76 78 850 52 54 55 59 60 62 77 89 93 95 96 901 03 04 07 11 18 24 54 57 60 61 1180 81 83 86 90 95 12 00 01 03 04 06 09 1213 22 23 24 26 27 28 30 31 32 33 34 35 38 39 40 44 51 53 54 55 59 65 66 67 69 71 72 78 74 75 83 84 85 87 90 93 96 97 మరియు 98.

894 మరియు 962 నెంబర్లుగల విద్యార్థుల ఫలితాలు తరువాత ప్రకటింపబడును.

అనాటమీలో ఉత్తీర్ణులు : 548 63 64 65 69 80 88 626 28 29 75 81 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 99 701 03 04 05 06 07 08 09 10 11 12 13 14 16 17 19 20 21 22 23 24 25 26 27 28 869 72 82 83 86 88 97 98 902 05 14 15 21 23 29 32 39 46 47 52 53 56 65 69 73 74 78 79 80 82 83 84 85 86 87 90 91 92 93 95 96 97 98 99 1000 01 02 03 05 07 08 09 10 11 12 13 14 15 17 18 19 1170 82 84 85 88 92 98 1214 16 19 43 63 64 68 76 79 82 86 1301 02 03 04 05 06 07 08 09 10 11 12 13 14 16 17 18 19 20 మరియు 21.

ఫిజియాలజీలో ఉత్తీర్ణులు : 552 56 60 72 75 94 95 98 600 01 06 08 11 12 13 14 19 31 33 36 39 49 55 56 77 80 730 31 33 851 63 79 85 906 12 31 33 35 37 41 42 55 64 1021 22 23 25 26 27 28 1179 97 1208 45 50 61 70 77 78 80 88 92 94 మరియు 1322.

సెకండ్ ఎం. బి. బి. ఎస్.

పార్టు—1

1323 24 25 26 27 28 29 30 31 32 33 34 36 37 38 40 42 43 44 45 47 48 49 50 51 52 54 55 56 57 58 59 60 61 65 66 68 69 70 71 72 73 74 75 76 77 79 81 82 84 85 86 87 90 91 92 93 94 95 96 97 98 99 1460 61 62 63 64 65 66 67 68 70 72 74 75 76 77 79 80 81 82 83 84 86 88 89 90 91 92 93 94 95 96 97 98 99 1501 03 04 05 06 20 21 22 23 24 25 26 27 28 29 31 32 33 34 35 36 37 40 41 42 43 44 45 46 ఎ 47 48 50 51 52 53 54 60 61 62 63 64 65 66 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 89 91 92 మరియు 94.

పార్టు—2

ప్రథమశ్రేణి : 1400 మాత్రం.

ద్వితీయశ్రేణి : 1401 02 03 04 05 06 07 08 09 10 14 16 17 18 19 20 21 22 24 25 26 27 29 31 32 33 34 35 36 37 39 41 42 43 44 45 47 1508 10 13 15 17 18 94 95 96 97 98 99 1600 01 02 03 04 06 09 10 11 12 13 14 19 20 22 23 24 25 26 27 28 30 31 32 33 34 36 37 38 39 41 42 43 44 45 46 47 48 మరియు 49.

ఫారెన్సిక్ మెడిసిన్‌లో ఉత్తీర్ణులు : 1398 1411 12 13 23 28 30 38 40 46 49 51 1507 09 11 12 14 16 91 92 1605 07 08 17 18 29 40 51 మరియు 52.

పాథాలజీ, బాక్టీరియాలజీలో ఉత్తీర్ణులు: 1452 53 55 56 57 1615 16 57 58 60 61 మరియు 62.

ఫైనల్-ఎం. బి. బి. ఎస్.

(అస్థిపంజరము; జి. ఎన్. టి. డిసీజెస్)

పార్టు—1

1663 64 66 67 69 70 71 72 73 76 77 79 80 81 83 86 1709 42 43 46 47 48 49 50 51 52 53 55 56 58 60 61 62 64 65 66 67 68 69 70 71 72 73 74 మరియు 75.

పార్టు—2

ప్రథమశ్రేణి : లేదు.

ద్వితీయశ్రేణి : 1669187 88 89 91 92 94 95 98 700 02 03 53 56 58 66 71 76 81 84 86 87 88 89 91 94 96 98 99 1800 01 మరియు 02.

సివెంటివ్, సోషల్ మెడిసిన్‌లో ఉత్తీర్ణులు : 1668 ఎ 70 71 72 73 74 75 76 78 79 82 85 86 93 97 99 1701 04 05 06 07 10 26 27 52 54 55 59 61 65 67 69 70 72 77 78 80 82 83 85 92 1803 05 07 08 09 మరియు 23.

మెడిసిన్‌లో ఉత్తీర్ణులు : 1671 75 76 1701 07 12 13 14 15 16 18 19 20 21 22 28 29 51 54 57 59 61 64 70 80 92 93 95 97 1806 07 10 11 14 16 24 25 మరియు 26.

సర్జరీలో ఉత్తీర్ణులు : 1673 75 78 80 90 93 96 1701 05 07 09 12 13 14 15 16 17 18 19 20 21 23 24 30 31 32 33 34 35 37 52 55 60 61 64 65 68 72 73 74 78 85 93 95 97 1803 04 05 06 08 10 11 12 14 16 17 18 19 20 21 22 27 28 29 మరియు 30.

అబ్స్టెట్రిక్స్, గైనెకాలజీలో ఉత్తీర్ణులు 1670 72 73 74 75 76 79 86 90 93 97 99 1705 08 11 12 13 14 15 17 22 23 24 38 39 40 41 55 60 62 64 65 67 68 70 72 74 75 77 78 79 82 83 85 92 95 97 1803 04 05 11 17 18 19 21 22 31 32 33 34 35 36 37 మరియు 38.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-5॥; సా॥ 7
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8. మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

ఆదివారం మే 20

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని (విజయవాడనుండి రిలే), 6-55 కార్యక్రమ వివరణ, 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే), 7-30 అమరవాణి (విజయవాడనుండి రిలే), 7-45 దేవేంద్ర బుద్ధేశ్వర్, 8-15 హిం. వా. 8-30 ఇండియన్ మ్యూట్యూస్, 8-35 సుబ్బు సంగీతము, 8-45 పిల్లలకు పాటలు, 9-00 చర్చా కేలియే.

మ॥ 12-30 చిత్రి జగత్, 1-00 రంగవల్లి-స్త్రీల కార్యక్రమం, 2-00 ప్రాథమిక సంగీతం 2-10 ఉ. వా. 2-20 బాలవినోదం-పిల్లల కార్యక్రమం, 3-00 మంజరి (నాటిక), 4-00 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా. 6-15 వగరవాణి స్వేచ్ఛకథాలు (నాటిక), 7-15 ఫుజల్ : గీత్, 7-30 వాద్యబృందము, 8-00 చిత్రి సీమ, 8 30 డి. కె. దతార్ : వయొలిన్, 9-15 ఉ. వా. 9-30 (ఢిల్లీనుండి రిలే), 9-45 సంగీత సభ : హిందూస్థానీ సంగీతం, 11-00 ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(60.12 మీటర్లు)

ఉ॥ 6 30 ఎ వలె 8 ఎ వలె 8.30 కె. చంద్రమౌళి-వయొలిన్.

(42.02 మీటర్లు)

మ॥ 12.30 ఎ వలె 2-10 శాస్త్రీయ సంగీతము 2-20 ఎ వలె 4 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

సా॥ 6 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 8 ఎ వలె 9-15 రాగలతుణం: హరికాంభోజి ఉదాహరణాత్మక ప్రసంగం 9-30 ఎ వలె 11 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 భక్తి రంజని: హిందీభజన్ 6-55 ప్రసార విశేషాలు 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి-సంస్కృతి కార్యక్రమం 7-45 త్యాగరాజ కృతి సమ్మాన్యాయం 8-15 హిం॥ వా. 8-30 పాలబడ్డి-పిల్లల కార్యక్రమం.

మ॥ 12-30 చాంగంటి గంగరాజు : వయొలిన్ 1 లక్ష్మీకాంతర్ 1-30 లలిత సంగీతం 3 వాతావరణ సూచన 3 హైదరాబాద్ వలె 4 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా 6-15 గ్రామస్థుల కార్యక్రమం: ఆంధ్రకేసరి బుర్రకథ 7-15 గ్రామ కార్యక్రమం. పరశురామ చరిత్ర 7-30 కల్పలతి-శ్రోతలకోరిక పాటలు 8 షేక్ మదీనా సాహెబ్ డి. పాండురంగరాజు: వయొలిన్ 9-15 లలిత సంగీతం 9-30 ఢిల్లీనుండి రిలే 9-45 గానసుధ 10 చాగంటి గంగరాజు : వయొలిన్ 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 ఈవిప్పాడిల్ కళ 7-00 వాద్యగోష్ఠి 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 త. వా. 7-30 కె. ఎస్. వెంకటరామన్ 8-00 మధురగీతం 8-15 నాదస్వరం (తిరుచ్చినుండి రిలే).

మ॥ 12-30 కీర్తనమాల 1-00 హిందూస్థానీ సంగీతం 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2-00 త.వా 2-10 వీణ, వేణువు: నిలయవిద్వాంసులు 2-30 ఎస్. సరస్వతి, కె. రాజేశ్వరి 3-00 పున్నయ్యకుడి వెంకటరామ అయ్యర్, వి. గోవిందస్వామి నాయకర్ : వయొలిన్ 4-00 వాతావరణ సూచన.

సా॥ 5-30 కె. శంకరి అమ్మాళ్ 6-05 ప్రాంతీయ కొయిదిగల్ 6-15 (గ్రామస్థులకు (తమిళం) (తిరుచ్చినుండి రిలే) 7-15 త. వా. 7-30 చిట్టి బాబు: వీణ 8-00 వి. ఆర్. గజలక్ష్మి 8-30 ఖండదేవి ఎస్. అలగిరిస్వామి: వయొలిన్ 9-00 త్రివేంద్రం ఎస్. ఎస్. మణిభాగవతర్ 9-30 తమిళవాడు జానపద గేయాలు 9-50 మధురగీతం 10-00 సంగీతామృతం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీటర్లు)

ఉ॥ 6-45 ఎవలె 7-15 సంగీతమాల 7-30 ఎవలె 8-15 ఎవలె.

(211.3, 49.80 మీటర్లు)

మ॥ 10-45 ఆటవిడుపు-పిల్లల కార్యక్రమము 11-30 కళారంగం- మలయాళ కదంబ కార్యక్రమం 12-0 హిందీ కన్నడమున కదంబ కార్యక్రమం 12-30 సూర్యకాంతి (తిరుచ్చి నుండి రిలే) 1-0 వాద్యగోష్ఠి 1-40 నేతారం 2.0 మధురగీతం 2-10 పాపామలర్-పిల్లలకు (తమిళం) 3-0 రాజామణి పిళ్ళై వారి పాపామలర్ (తమిళం)

(49 02 మీటర్లు)

మ॥ 12-30 ఎవలె 2-0 వి. ఎస్. లక్ష్మీనారాయణన్: స్వాతి తిరునాళ్ కృతులు 2-30 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

సా॥ 6-0 ఎవలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 8-0 నాదస్వరం 8-15 ఎవలె 9-15 నాటిక (విజయవాడనుండి రిలే) 9-30 ఎవలె 11-0 ప్రసారసమాప్తి.

క్రీడలు

ఆసియా పోటీలకు భారత వెయిట్ లిఫ్టింగ్ జట్టు ఎన్నిక

26 న కలకత్తాలో ట్రయల్ పోటీలు

కలకత్తా, మే 17 :

ఆగస్టులో జకార్తాలో జరిగే నాల్గవ ఆసియా క్రీడోత్సవాలకి భారత వెయిట్ లిఫ్టింగ్ జట్టును ఎన్నుకొనేందుకు సన్నాహాలు ప్రారంభమైనవి.

ట్రయల్ పోటీలు జరిపేందుకు యిక్కడ ఏర్పాట్లు చేస్తున్నారు.

మే 26 వ తేదీన కలకత్తాలో ట్రయల్ పోటీలు జరుగగలవని భారత వెయిట్ లిఫ్టింగ్ సమాఖ్య గౌరవ కార్యదర్శి శ్రీ కాలికింకర్ ప్రకటించారు.

లేపర్ నుంచి సెట్టు తీసుకొన్న లాల్

లుగానో, మే 17 : ఆట ఆటకు అభివృద్ధి చూపుతున్న భారతి టెన్నిస్ ఆటగాడు శ్రీ ప్రేమ్ జిత్ లాల్ చెడిక్కుడ స్విట్జర్లాండు అంతర్జాతీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో క్వార్టర్ ఫైనలు ముందుఘట్టంలో బింబులన్ ఛాంపియన్ శ్రీ రాడ్ లావర్ నుంచి ఒక సెట్టు తీసుకోగలిగాడు. అయితే చివరకు శ్రీ లేవర్ శ్రీలాల్‌ను 2-1 సెట్లతో 6-4, 8-6, 6-4 గేములతో ఓడించి వేశారు.

ఉత్తర మండలంపై దక్షిణజట్టు గెలుపు

మద్రాసు హాకీ పోటీలలో

మద్రాసు, మే 17 : చెడిక్కుడ ఎగ్మూర్‌లో అంతర మండల హాకీ పోటీలలో దక్షిణమండలం, ఉత్తర మండలాన్ని 3-2 గోలులతో ఓడించింది. అన్ని గోలులూ పెనాల్టి కార్నర్‌ల ఫలితాలు.

వరంగల్ మూలాన మంగళ, బుధవారాలలో పోటీ సాగలేదు.

నేటి పోటీలో అందరిలోకి దక్షిణ మండలం జోట్ సైడ్ రైట్ జబ్బార్ ప్రతిభావంతంగా ఆడినారు.

రెండు టీమల ఆటగాళ్ళ పేర్లు వి.

దక్షిణ మండలం: మైకేల్ వాలర్, మదురాజన్, మూర్తి, కనకరాజ్, దాస్, సత్యనారాయణ, బాసుకట్, కృష్ణమూర్తి, వాసరాజ్, పీటర్, జబ్బార్.

ఉత్తర మండలం: రషీద్, బాలసుబ్రహ్మణ్యం, ఇకబాల్‌సింగ్, బి. సి. శాలా, రాజేంద్రసింగ్, గుర్మీత్ సింగ్, ఫలపుద్దీన్, ఈశామ్, హర్బీందర్ సింగ్, ఉద్దామ్‌సింగ్, డోగ్రా.

కాలేజి విద్యార్థుల బాడ్మింటన్ పోటీలు

చెన్నరాష్ట్ర సంఘం కృషి

మద్రాసు, మే 17: ప్రతిసంవత్సరం జరిపే ప్రాంతాల రాష్ట్ర కాలేజి విద్యార్థుల బాల్ బాడ్మింటన్ పోటీలు నిర్వహించేందుకు, ప్రతిజిల్లా సంఘము ప్రతిసంవత్సరము పాఠశాలల విద్యార్థుల బాల్ బాడ్మింటన్ పోటీలు నిర్వహించేందుకు చెన్నరాష్ట్ర బాల్ బాడ్మింటన్ సంఘ కార్యవర్గం తీర్మానించింది.

అంతరజిల్లా ఛాంపియన్‌షిప్పును, రాష్ట్ర సీనియర్‌లకు పోటీలను విభిన్న జిల్లా సంఘాలు వరుసక్రమంలో నిర్వహించేందుకు అనుమతించ తీర్మానించారుకూడా.

7-30 ఎవలె 8_15 ఎవలె.

(211.3, 49.80 మీటర్లు)

మ॥ 10-45 ఆటవిడుపు-పిల్లల కార్యక్రమము 11_30 కళారంగం- మలయాళ కదంబ కార్యక్రమం 12-0 హిందీ కన్నడమున కదంబ కార్యక్రమం 12-30 సూర్యకాంతి (తిరుచ్చి నుండి రిలే) 1-0 వాద్యగోష్ఠి 1_40 నేతారం 2.0 మధురగీతం 2_10 పాపామలర్_పిల్లలకు (తమిళం) 3-0 రాజామణి పిళ్ళైవారి పాపామలర్ (తమిళం)

(49 02 మీటర్లు)

మ॥ 12_30 ఎవలె 2-0 వి. ఎస్. లక్ష్మీనారాయణన్: స్వాతి తిరునాళ్ కృతులు 2_30 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

సా॥ 6-0 ఎవలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7_15 గ్రామస్థుల కార్యక్రమం 8-0 నాదస్వరం 8_15 ఎవలె 9_15 నాటిక (విజయవాడనుండి రిలే) 9_30 ఎవలె 11-0 ప్రసారసమాప్తి.

మద్రాసు హైకోర్టు శతవార్షికోత్సవం

మద్రాసు, మే 17: మద్ర

ఆంధ్రా మెట్రిక్యులేషన్ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు 1962 మార్చిలో నిర్వహించిన ఈ క్రింది పరీక్షలలో పాసయినవారి నంబర్లు:

మెట్రిక్యులేషన్ పరీక్ష

మొదటి తరగతి:—15 94 173 77 80 279 453 664 80 86 87 88 92 702 31 32 42 44 844 1108 32 38 1257 65 99 1309 80 1424 1790 2004 35 49 50 53 2101 11 21 32 2269 2496 97 2507 09 11 50 57 67 68 2662 2932 45 58 99 3243 53 64 75 92 3394 98 3635 85 3863 4060 96 99 4109 20 27 28 32 45 51 85 92 95 4202 4 6 50 4305 10 12 14 15 17 18 21 24 29 36 39 52 54 69 73 76 83 86 87 97 4407 56 4701 5022 29 32 38 58 76 5102 5225 57 5322 56 94 5402 09 43 5689 6127 37 39 49 55 60 93 6201 08 10 39 40 41 42 53 65 73 83 86 6348 6421 6486 6731 40 52 53 54 56 64 65 69 86 87 89 6810 14 19 42 71 76 79 81 83 6969 96 7003 46 90 7272 87 89 7393 7491.

రెండవ తరగతి:—11 149 151 160 178 184 192 196 223 232 233 239 244 248 252 262 264 270 285 291 331 335 342 343 63 64 77 90 95 99 450 70 80 81 82 502 07 14 17 34 43 55 59 69 86 661 67 77 81 91 96 97 710 14 18 25 30 38 51 804 24 27 42 46 47 83 94 96 97 905 13 14 15 38 39 68 72 82 1003 48 56 72 74 89 98 1137 44 57 59 62 89 91 1297 1345 77 1411 84 92 1543 1600 34 39 45 55 82 1708 30—(ఎ) 53 71 75 93 1852 57 74 1939 46 93 94 2013 42 45 47 49—ఎ 67 68 74 82 90 95 98 2112 14 15 43—ఎ 44 45 49 53 65 67 73 2222 39 41 49 61 62 81 2316 46 48 54 57 58 89 93 94 2414 17 23 33 43 61 83 99 2504 14 19 25 29 45 48 69 87 99 2600 25 36 77 91 92 2747 2803 09 10 19 54 68 87 97 2907 60 63 76 88 93 3002 04 08 13 59 91 3112 27 41 85 3235 44 61 62 65 81 84 93 3325 48 57 73 92 95 3407 29 35 45 66 76 3581 3618 19 33 50 85ఎ 3700 03 08 14 15 3858 64 73 77 78 79 82 89 90 3907 62 4049 73 85 95 4116 23 33 38 42 47 75 80 82 83 89 90 93 98 99 4205 34 45 55 78 86 92 99 4302 03 04 10—ఎ 23 25 28 32 53 56 57 62 64 70 72 75 84 90 4410 19 2224 32 33 43 46 49 53 67 73 75 4515 17 27 31 36 42 51 54 60 71 74 84 93 4600 02—ఎ 97 4762 81 93 4822 28 34 80 4908 11 74 5011 23 36 37 39 61 66 77 84 87 5130 53 71 92 5219 21 38 68 83 96 5304 09 27 49 54 92 5407 32 47 50 85 86 5529 75 80 5755 5817 59 6022 6112 19 32 54 68 74 75 78 80 84 92 9204 17 19 23 38 45 47 48 49 58 77 78 6351 6353 6376 78 91 92 6404 12 27 56 64 65 73 75 78 6501 03 09 10 29 53 68 70 6627 40 82 6702 06 24 62 71 91 6803 44 48 49 51 56 58 64 66 67 69 74 75 77 82 85 6918 43 82 91 7009 10 24 30 43 45 61 75 7110 83 87 95 7202 22 33 78 7300 03 38 7407 28 73 77 80 85 7514 25 35 50 62 67 80 81 90 94 7609 33 70 95.

మూడవ తరగతి:—2 6 9 13 14 22 24 32 37 39 45 68 71 73 82 84 95 96 104 12 14 15 18 19 27 28 30 31 32 38 40 41 43 50 57 63 65 68 70 72 82 87 89 90 93 94 98 205 10 14 18 21 29 31 46 55 59 63 71 76 77 96 97 99 309 11 14 17 18 20 22 25 26 28 32 38 41 45 50 56 60 71 80 83 87 94 402 03 04 12 14 25 28 29 56 57 58 61 64 76 83 88 91 92 95 96 503 06 13 15 21 36 46 47 54 57 61 63 67 74 75 82 83 91 93 604 07 08 11 13 14 17 18 23 28 39 42 43 44 45 54 62 66 68 78 85 94 95 705 06 09 11 21 36 49 56 57 64 69 72 74 76 81 89 94 99 808 14 26 28 30 33 43 50 51 54 55 65 78 79 88 95 98 907 16 20 26 60 69 75 99 1005 28 35 55 59 68 76 81 92 99 1100 1100—ఎ 03 19 23 24 27 35 55 65 66 73 75 79 82 84 87 1206 13 14 20 23 24 27 28 34 39 42 45 48 53 55 59 62 71 72 75 95 1322 30 35 38 39 41 43 60 62 74 78 79 82 88 89 94 96 97 1401 03 04 06 12 17 20 22 23 31 66 69 77 1522 23 40 41 48 56 77 79 87 1603 13 30 32 40 54 60 64 72 83 88 89 95 1702 04 06 07 11 14 20 29 35 38 39 41 42 47 49 54 60 66 72 78 81 82 89 96 1803 06 09 12 16 34 41 48 51 56 60 62 70 75 77 81 93 1908 20 25 29 31 33 34 48 52 53 61 64—ఎ 67 71 72 74 75 77 79 82 87 2002 10 12 31 32 38 51 62 72 76 77 79 85 89 97 2102 04 05 07 08 13 19 20 22 25 33 38 42 47 48 50 55 56 58 61 63 64 69 76 77 81 96 97 2204 05 12 14 21 32 40 42 54 55 59 71 72 73 78 83 84 88 91 94 95 2302 05 07 08 11 13 14 17 18 22 23 24 30 31 35 37 40 41 42 43 47 49 50 52—ఎ 56 59 60 61 71 72 73 74 81 82 87 91 95 97 2407 09 10 15 24 34 36 37 38 41 54 59 60 63 64 67 69 79 81 83—ఎ 92 98 2506 12 20 26 36 42 46 49 52 54 55 59 63 65 66 76 79 81 92 94 95 2605 18 22 27 30 42 43 44 60 66 69 73 76 87 99 2704 05 11 32 36 37 38 41 57 59 62 65 66 69 71 72 73 74 77 80 81 82 86 88 89 90 93 97 2802 04 05 06 08 14 20 23 28 63 64 69 73 75 91 94 95 96 2902 04 10 12 20 21 24 26 28 42 47 51 54 70 91 92 96 3007 09 10 17 19 27 29 40 44 48 51 55 68 75 76 81 96 99 3101 03 04 07 08 17 21 28 29 36 49 58 59 78 81 83 3208 09 13 19 30 45 60 63 66 69 70 78 83 85 96 3303—ఎ 08 10 11 20 23 24 29 33 36 40 41 43 45 47 62 63 67 84 85 86 93 96 97 3410 11 13 18 19 21 31 34 40 41 43 47 51 53 58 58—ఎ 61 74 75 77 83 90 97 3511 27 34 39 48 49 56 58 68 69 93 96 3602 05 11 20 39 42 43 44 51 57 60 81 82 83 84 89 91 92 97 3705 09 11 20 24 38 39 42 44 45 46 50 56 58 62 72 98 3808 21 34 61 66 67 68 70 71 80 81 83 84 85 86 87 88 94 95 97 3900 04 11 17 18 27 29 32 58 60 61 81 82 85 86 90 4003 04 08 10 15 17 18 21 30 42 43 52 55 58 61 68 78 81 83 86 91 92 4100 07 26 35 36 48 53 57 65 68 72 78 84 91 94 96 97 4201 09 21 25 28 30 32 35 38 44 53 53—ఎ 60 62—ఎ 65 71 72 77 79 81 85 87 89 90 4301 07 13 16 35 37 39 40 45 47 51 59 60 63 66 67 71 74 77 78 81 82 85 95 4402 04 06 08 11 12 13 14 18 21 23 25 34 35 38 39 40 42 50 51 52 55 59 61 62 66 69 70 71 72 74 78 80 82 86 91 92 93 94 4501 02 03 04 05 06 07 08 09—ఎ 09 10 19 21 24 25 26 30 34 40 43 49 53 56 64 68 69 76 77 80 81 87 94 95 96 97 99 4609 10 12 21 37 46 47 50 61 69 75 88 94 98 4718 19 22 23 29 38 42 45 55 60 63 64 79 82 91 4800 03 05 07 08 09 10 12 13 15 16 19 23 35 38 41 42 44 51 59 61 63 68 69 73 74 85 91 4902 03 07 16 17 18 19 20 21 23 24 25 28 31 46 59 61 67 80 5003 08 09 20 28 35 42 43 47 48 55 59 63 67 68 74 82 85 99 5110 18 22 23 32 33 39 42 43 46 49 52 65 68 69 84 89 90 91 93 97 98 5207 09 15 20 23 24 52 80 82 84 86 98 99 5303 05 08 10 11 2326 39 40 44 50 63 70 72 85 95 5421 46 59 67 72 76 77 81 93 94 97 5507 09 20 21 34 40 41 51 54 55 56 57 58 60 61 64 74 76 77 89 90 91 98 5602 03 15 21 24 25 27 33 40 41 45 48 50 54 56 59 63 68 73 81 84 93 96 5701 04 06 17 22 31 34 46 51 52 65 78 79 87 90 92 96 5821 22 30 38 54 55 60 73 75 82 84 88 5907 08 11 13 17 18 21 23 41 48 ఎం 50 53 6021 66 67 69 95 96 97 6102 04 16 21 24 25 26 28 41 45 48 57 58 59 63 67 72 79 81 85 88 89 95 97 6206 27 29 33 37 43 51 54 57 64 66 67 70 71 74 75 79 82 84 6315 19 38 47 62 73 75 81 96 6406 07 09 14 15 16 29 39 47 57 58 60 67 71 74 79 80 83 89 94 95 98 6502 04 17 19 30 32 43 54 56 57 69 73 74 82 83 89 94 98 99 6602 14 16 20 24 26 29 34 37 38 74 75 86 98 6700 04 08 09 41 47 88 57 66 77 80 81 82 90 92 97 6800 15 22 25 32 34 41 43 65 72 78 80 84 86 89 90 93 94 98 6902 03 05 09 10 13 25 32 33 35 36 48 54 58 67 73 93 97 98 7001 02 06 16 22 28 31 33 34 36 44 57 83 84 87 94 97 99 7107 13 22 49 54 61 78 82 88 88—ఎ 97 98 7203 07 08 25 26 27 28 30 32 39 44 46 49 51 53 56 60 65 73 75 77 81 91 94 96 99 7301 02 20 21 25 33 37 42 55 62 64 65 74 94 96 7412 15 24 25 26 31 34 38 43 44 48 58 59 62 68 75 78 82 88 99 7500 05 06 10 11 12 16 20 21 23 26 28 33 48 54 61 64 66 70 75 76 86 88 89 92 95 7600 02 05 07 11 14 22 26 32 35 37 43 45 62 66 69 73 77 79 81 87.

579 1258 1320 1416 1521 1627 1675 1718 1768—ఎ 1780 1959 1965 3071 5072 5537 5547 6723 6793 6794 6795 6888 7274 7483 నంబర్ల ఫలితాలను దరిమిలా ప్రకటిస్తారు.

416 474 527 815 887 1077 1111 1139 1147 1150 1409 1442 1493 1614 1665 1685 1691 1830 1843 1888 1913 2064 2129 2390 2428 2429 2650 2822 3350 3770 3777 3801 3802 3992 4398 5072 5150 5179 5255 5275 5437 5682 5685 6302 6389 6592 6749 6959 6961 6974 7032 7054 7136 7449 7464 7542 నంబర్ల ఫలితాలు నిలిపివేయబడినవి.

మార్కుల స్టేట్‌మెంట్లను దరఖాస్తులలో ఇచ్చిన చిరునామాలకు మే 29 తరువాత పంపుతారు.

ఇంటర్‌మీడియట్ పరీక్ష

పార్టు—I

మొదటి తరగతి:—61 65 361 584 850 919 1308.

రెండవ తరగతి:—5 9 14 26 28 30 35 38 42 44 357 366 372 396 399 400 03 04 05 565 67 82 89 604 10 15 18 19 838 30 45 52 53 54 63 64—ఎ 65 68 71 72 73 83 85 92 98 900 01 04 05 09 916 1208 26 55 57 68 75 76 92 95 1307—ఎ 11 1551 1570.

పార్టు 1:—2 6 7—ఎ 8 11 16 21 22 24 43 49 56 57 59 60 62 63 67 68 73 82 83 94 98 101 13 21 28 34 42 48 58 59 61 65 66 68 70 71 77 78 354 58 63 64 65 68 69 70 71 73 75 76 78 80 83 87 88 90 92 98 401 08 11 12 23 24 30 32 36 51 52 57 60 61 65 555 56 62 64 68 70 72 80 85 600 06 07 09 11 12 14 25 27 32 39 41 42 44 54 66 61 64 66 69 70 71 73 77 83 87 96 707 08 16 829 32 34 35 40 41 42 44 46 48 51 55 56 64 66 77 82 88 90 91 96 99 914 17 18 26 32 40 41 43 44 45 46 51 57 65 70 75 76 78 86 88 1002 14 20 22 27 34 38 41 44 45 50 51 52 54 1219 24 25 29 30 31 32 35 37 40 48 52 53 54 58 59 63 64 78 82 84 85 88 91 97 99 1302 07 14 15 16 24 30 31 39 43 45 46 47 52 59 62 63 65 83 88 94 99 1401 04 07 08 14 52 56 59 60 65 67 68 71 80 82 87 89 90 91 92 93 1605.

పార్టు 2:—2 6 7—ఎ 8 11 12 15 16 18 21 22 24 29 31 33 34 37 40 43 46 47 49 50 51 53 55 56 57 58 59 60 64 67 68 69 71 103 04 06 82 84 85 86 87 352 54 55 56 58 59 60 64 68 70 71 74 75 77 78 79 80 81 82 83 84 85 86 87 88 90 91 92 93 94 95 97 98 401 09—ఎ 10 11 12 26 72 73 554 58 62 63 64 68 69 70 71 72 74 75 77 78 79 80 83 85 86 87 88 90 92 95 96 97 98 99 600 02 05 07 08 09 12 14 16 21 22 23 24 25 58 717 18 20 29 30 32 33 34 35 36 37 40 41 42 44 48 49 51 55 56 57 58 59 61 64 67 69 74 75 76 77 78 80 81 82 86 87 88 89 90 91 93 95 96 97 99 902 06 07 08 11 12 13 14 15 17 18 53 55 1055 56 58 59 1209 10—ఎ 11 13 14 15 16 19 20 23 24 25 29 30 33 34 35 37 39 40 41 43 44 45 46 47 48 49 51 52 54 59 63 67 69 70 72 74 77 78 79 80 81 82 83 84 85 86 87 88 91 94 96 97 98 99 1301 05 06 10 12 14 15 17 19 55 56 1417 19 20 21 22 23 24 1552 53 55 56 57 58 59 60 61 62 63 65 66 69 71 మరియు 1613.

పార్టు 3: 17 18 25 36 47 55 66 83 91 92 94 98 99 100 01 03 04 05 202 16 20 31 32 34 35 36 39 41 42 44 46 51 52 56 57 58 59 60 63 69 70 74 75 77 80 82 86 87 98 300 04 06 07 09 10 12 17 19 20 21 22 23 24 25 29 32 34 37 38 39 43 44 47 62 408 21 23 25 87 91 92 94 97 98 99 500 08 09 12 19 21 25 26 27 28 31 33 36 37 38 39 40 42 46 47 51 52 76 621 22 27 28 32 34 37 42 44 49 51 54 722 36 42 44 49 52 53 58 62 63 64 71 80 81 82 83 85 86 87 88 89 90 91 92 93 94 97 98 99 801 02 03 04 06 11 15 16 17 18 21 22 24 26 36 58 66 902 13 26 31 32 35 40 41 43 44 45 46 49 51 55 1065 66 73 90 92 97 98 99 1100 05 09 14 16 17 17 ఎ 18 22 26 27 28 31 34 37 39 46 47 48 50 51 53 55 56 60 61 62 65 66 68 70 75 76 78 80 81 82 85 86 90 91 92 93 95 96 97 1200 01 03 05 06 32 58 1306 29 40 43 45 47 48 55 1429 35 39 40 42 46 47 48 52 54 55 57 59 62 68 69 70 73 75 76 79 80 87 90 91 92 93 94 95 96 98 99 1501 02 03 04 05 06 11 13 15 20 22 23 25 27 28 29 31 32 37 38 39 40 43 44 45 47 50 62 76 80 82 1616 23 24 26 27 29 33 35 36 37 38 39 39 ఎ 44 45 48 49 50 51 53 55 57 58 60 62 63 64 65 66 67 68 69 70 71 73 మరియు 75.

402 633 807 814 823 923 1063 1210 1212 1217 1260 1266 1300 1524 మరియు 1546 నంబర్ల ఫలితాలను నిలిపి ఉంచారు.

27 211 26 37 45 61 71 81 90 91 318 28 31 89 413 86 518 34 49 73 93 613 724 31 34 51 71 72 74 96 809 43 70 952 1093 1102 06 23 29 38 67 69 79 1228 71 93 1350 1444 74 84 1513 ఎ 16 35 1620 52 61 నంబర్ల ఫలితాలను దరిమిలా ప్రకటిస్తారు.

ఢిల్లీలో ప్రేలుళ్లు ఇద్దరి అరెస్టు

న్యూఢిల్లీ, మే 17: ఇటీవల సంభవించిన ప్రేలుళ్ళ సందర్భంలో నగర పోలీసులు ఇద్దర్ని అరెస్టు చేశారు.

ఆ పరిసరాలలోని ఒక 50 మందిదాకా పోలీసులు ప్రశ్నలు వేశారు.

అరెస్టుఅయిన వారిలో ఒకనికి మొరాదాబాద్ జిల్లా అని తెలుస్తోంది.

ఆంధ్రలో దుక్కి ఇనుము కర్మాగారం

ఉద్యోగులతో సాంకేతిక సంఘం చర్చలు

హైదరాబాద్, మే 17: ఆంధ్రప్రదేశ్‌లో దుక్కి ఇనుము కర్మాగారమును స్థాపించే అవకాశములను పరిశీలించే నిమిత్తము భారత ప్రభుత్వము వారు నియమించిన సాంకేతిక సంఘం నిన్న ఇక్కడ సమావేశమైంది.

జంషెడ్‌పూర్‌లోని ఖనిజపరిశోధనా కేంద్రము డైరెక్టరు డాక్టర్ నిరుపాన్ నివేదికను ఈ సంఘం పరిశీలించారు.

ఈ సందర్భమున పరిశీలన ద్వారాలో టెంపరేచర్ కార్బనైజింగ్ విధానమువలన తక్కువ ఖర్చే వినియోగము అవుతుందనీ, ఆంధ్రప్రదేశ్‌లో దొరికే బొగ్గును వినియోగించవచ్చని పరిశీలనలో వెల్లడి అయినట్లు తెలుస్తోంది.

సాంకేతిక సంఘం త్వరలోనే తమ సిఫార్సులను భారతప్రభుత్వానికి అందజేస్తారు.

ఆక్సిజన్, అసిటిలీన్ పరిశ్రమలు

ఆంధ్రప్రదేశ్‌లో ఆక్సిజన్ అసిటిలీన్ పరిశ్రమలను ఆరు నెలలపాటు ప్రజా వసర పరిశ్రమలుగా ప్రభుత్వము ప్రకటించింది.

ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సు

58 ఏళ్లకు పెంచినట్లు మంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 18:

ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయఃపరిమితిని మూడు సంవత్సరాలు అంటే 58 ఏళ్ళకు పొడిగించాలని ప్రభుత్వము నిశ్చయించినట్లు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు ఇక్కడ ప్రకటించారు.

సచివాలయంలోని తమ కార్యాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్బంధ ప్రాథమిక విద్యను అమలుపర్చినందున ఈ పాడిగింపు అవసరమైందన్నారు. ప్రభుత్వము ఎంతో కృషిచేస్తున్నా కొరత ఉన్నదని మంత్రి చెప్పారు.

ఇతర ప్రభుత్వ ఉద్యోగులవలెనే ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయఃపరిమితి 55 నిండి అయినా ఉపాధ్యాయులకు సంబంధించి వుత్తర్వు ద్వారా వారిని మరో మూడు సంవత్సరాలు ఉద్యోగములో వుంచుతారని అన్నారు. రికార్డు, ఆరోగ్యము బాగుండకపోతే తప్ప సాధారణముగా ప్రభుత్వపాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల సేవను మూడు సంవత్సరాలు పొడిగిస్తారని చెప్పారు.

"ఖాళీలేకుండగనుల ప్రవేశమునకు రద్దీ ఎక్కువగావున్నందున నగరములో మరికొన్ని కళాశాలలు ఏర్పాటుచేయవలసిందిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు మా చించివున్నారు. ఈ సూచన పరిశీలనలో వున్నది. ఉన్నతపాఠశాలల విద్యార్థులందరికీ ప్రవేశము లభించేందుకు విద్యాశాఖ చర్యలు తీసుకుంటున్నది. ఎక్కువమంది విద్యార్థులు వస్తున్నందున మరికొన్ని పాఠశాలలను స్థాపించవచ్చును. కొన్ని పాఠశాలలను ఉన్నతపాఠశాలలుగా మార్చే విషయం గూడా పరిశీలనలో వుంది" అని శ్రీ పి. వి. జి. రాజు చెప్పారు.

మద్రాస్‌లోవలెనే రాష్ట్రంలోని కళాశాలలన్నింటికీ పరీక్షా ప్రమాణాలు ఒకవిధముగావుండేటట్లు తమ అభిలాషని విద్యామంత్రి చెప్పారు.

"మద్రాస్‌లో రాష్ట్రంలోని కళాశాలలన్నింటికీ మద్రాస్ విశ్వవిద్యాలయం పరీక్షలను నిర్వహిస్తుంది అన్నామలై విశ్వవిద్యాలయం లాంటి ఇతర విశ్వవిద్యాలయాలు రెసిడెన్షియల్ విశ్వవిద్యాలయాలుగా వుంటున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రం అంతటా ఆగ్రా విశ్వవిద్యాలయంవారు పరీక్షలను నిర్వహిస్తారు. దురదృష్టవశాత్తు మనరాష్ట్రంలో అన్నీ రెసిడెన్షియల్, అన్న పరీక్షలు నిర్వహించే విశ్వవిద్యాలయాలుగా వున్నాయి. ఇందువలన విద్యార్థులకు అనేక చిక్కులు ఏర్పడుతున్నాయి. ఒక విశ్వవిద్యాలయం డిగ్రీకిబదులు పరిగణవుంటే మరొక విశ్వవిద్యాలయం డిగ్రీకి లేకుండా వుంది. ఈ చిక్కును తొలగించుటకు రాష్ట్రం అంతకు పరీక్షలను నిర్వహించే విశ్వవిద్యాలయం ఒక్కటే వుండాలి. ఇందువలన ఉన్నత విద్యకు మంచి అవకాశాలు ఏర్పడుతాయి" అని శ్రీ రాజు చెప్పారు.

ఇంజనీరింగ్ కళాశాలల్లో బాలికల ప్రవేశమును ప్రోత్సహించబడుతుందనీ, అందు నిమిత్తము ఈ సంవత్సరం కాకినాడ ఇంజనీరింగ్ కళాశాలలో ముగ్గురు బాలికలను చేర్చుకుంటారని విద్యామంత్రి చెప్పారు.

పొరుగు రాష్ట్రాలతో పోల్చుకుంటే పాలిటెక్నిక్‌ల ఏర్పాటుకు కేంద్రము ఇచ్చే సౌకర్యాలను ఆంధ్ర ప్రదేశ్ పూర్తిగా వినియోగించుకోవడము లేదని మొదటిరెండు ప్రణాళికలలో ప్రయివేటు రంగములో మూడు పాలిటెక్నిక్‌లు మాత్రము ఏర్పడినవని శ్రీ రాజు అన్నారు. ప్రవేటు పాలిటెక్నిక్‌లకు భారతప్రభుత్వము 50% సహాయం ఇస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వము కూడా మాత్రము ఖరీదా కాని, మిగిలిన 25% యాజమాన్యము వారు భరించాల్సివుంటుందని చెప్పి ప్రయివేటు పాలిటెక్నిక్‌లు ఎక్కువగా ఏర్పడేట్టు చూడటము తమ విధానమని చెప్పారు.

వెల్లి ఉద్యోగులతో సమస్య చర్చలు

ఏర్పాటు పూర్తి అయినట్లు హోంమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 18: కేంద్రప్రభుత్వ ఉద్యోగులతో సమస్య గురించి సంబంధించిన ఏర్పాట్లపై తమ మంత్రి వర్గము నిర్ణయం తీసుకున్నదనీ, దానిని మంత్రిమండలికి ఇమిడ్చింది దన్నట్లు కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు లోక్‌సభకు తెలియజేశారు.

ఈ ఏర్పాటు ఎప్పటికప్పుడు సమీక్షలో వుంటూనే లేక మరే విధముగా వుండేది మంత్రి తమ సమాధానాలలో వెల్లడించలేదు.

మంత్రిమండలి స్థాయిలో ఈ విషయాన్ని ఖరారు చేసేముందు ఉద్యోగుల ప్రతినిధులతో సంప్రదిస్తారా అని శ్రీ ఎస్. యం. బెనర్జీ అడిగారు.

కార్మిక మంత్రిత్వము ఇదివరకే సంప్రదించి వున్నందున అవసరం వుంటుందని అనుకోనేమని అవసరమని ప్రభుత్వానికి తోచినపుడు సంప్రదించవలసి వుంటుందని హోంమంత్రి చెప్పారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ కార్మిక మంత్రిత్వము, వివిధ ఉద్యోగుల సంఘాలమధ్య జరిగిన చర్చల వివరాలు తమకు తెలియవని ప్రస్తుతానికి ఈ సమస్య సంప్రతింపుల ఏర్పాటు భారత ప్రభుత్వ వివిధ శాఖలకు పరిమితమై వుండగలదని శ్రీ శాస్త్రి చెప్పారు.

కలకత్తా తెనుగు పాఠశాలా భవనం

ఆంధ్ర ప్రభుత్వ విరాళం: 5000 రూపాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 16: కలకత్తా కిడ్డర్‌పూర్‌లో ఒక తెలుగు హైస్కూలు భవనం నిర్మించేటందుకుగాను ఆంధ్ర ప్రభుత్వం ఒక 5000 రూపాలు యివ్వ నిర్ణయించుకున్నది.

కలకత్తా మ్యునిసిపాలిటీకి చెందిన జాగాలో, వారికి అద్దెకే పద్దతిన తీసుకుని దీనిని కడతారని తెలుస్తోంది.

దేవాలయ ముఖద్వార శంకుస్థాపన

ఒంగోలు, మే 18: ఒంగోలు తాలూకా కరవదిలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ముఖద్వారానికి ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి మధ్వశ్రీ కాశీకృష్ణాచార్యులు యీ నెల 6వ తేదీన శంకుస్థాపన చేశారు. శ్రీ డి. రామనాథశాస్త్రి సభకు అధ్యక్షతవహించగా మేనేజింగ్ ట్రస్టీ, పండితి విశుపాటి వెంకటరాయశర్మ ఆస్థానకవికి ఆలయ మర్యాదలతో ఊరేగింపు జరిపారు.

(స్వ. వి.)

పెందుర్తి బ్లాక్ నీటి సరఫరా పథకం

మంత్రి శ్రీ ఆలపాటి సలహా

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, మే 18: పెందుర్తి బ్లాకులో తాత్కాలికంగా నిలిపివేయబడిన గ్రామీణ నీటి సరఫరా పథకంను అమలు జరపడానికి నిధుల శేషాయింపుకు లోబడి, ప్రజారోగ్యశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు మొదటగా 7 వేలు మంజూరు చేయవలసిందిగా మున్సిపల్ పరిపాలన మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య విశాఖపట్నం జిల్లా పరిషత్‌కు, పెందుర్తి పంచాయతీ సమితికి సలహా యిచ్చారు.

పంపుసెట్లు మామూలుగా పనిచేసేటట్లు చూడవలసిందిగా ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీర్ ఉత్తర్వులు జారీ చేశారు.

నీటి సరఫరా పథకం అమలు నిర్వహణ ఖర్చులకు నిధులు లేవనుకు, పెందుర్తి బ్లాకులో 60 వేల మందికి మంచినీటి సరఫరా లేకుండావేస్తూ, పై పథకం అమలును అకస్మాత్తుగా ఆపివేసిన సంగతి పాఠకులకు విదితమే.

అనకాపల్లిలో మంచినీటి కొళాయిలు

మంత్రి శ్రీ ఆలపాటిచే ప్రారంభోత్సవం

అనకాపల్లి, మే 15: అనకాపల్లి మంచినీళ్ల కొళాయిలకు మున్సిపల్ పరిపాలన మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ప్రారంభోత్సవం చేశారు. కొళాయిలు తయారై సంతవరకు పట్టణంలో మంచినీటి సరఫరా జరుగుతూందని, అన్ని ప్రాంతాలకు కొళాయిలు తొందరగా వేయాలని మంత్రి చెప్పారు.

మున్సిపల్ ఆస్పత్రిలో శిశు వార్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. డా॥ శ్రీ విశ్వనాథం ఆస్పత్రి ఉపయోగం గురించి, ఆస్పత్రికి కావలసిన సహాయాన్ని గూర్చి తెల్పారు.

పొదుపు ఉద్యమం

కేంద్ర ఉద్యోగుల జీతాలలో వసూళ్లకు కొత్తపథకం

న్యూఢిల్లీ, మే 18: ప్రభుత్వోద్యోగుల జీతాలలో కొంతభాగాన్ని వారి అనుమతితో చిన్నమొత్తాల పొదుపు కింద చెయ్యబడిపెట్టే పథకం త్వరలో ప్రవేశపెట్టనున్నారని భావిస్తున్నారు.

ఈ విషయాన్ని నేడు లోక్‌సభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీమతి తారకేశ్వరీసిన్హా వెల్లడి చేశారు.

పథకం సూత్రప్రాయంగా అంగీకరింపబడిందని వివరాలు రచింపబడుతున్నాయని ఆమె తెల్పారు.

స్వామి ట్యుటోరియల్ కాలేజి

24, మాట్రీస్ రోడ్, మద్రాసు—18.
టీచర్ పోస్టల్

జయము పొందుటకు ఇప్పుడే చేరండి

ఈదిగువ టికి తగిన గొప్పతర్ఫీదు ఇవ్వబడును:

* ఆంధ్రా మెట్రిక్ సెప్టెంబరు & మార్చి 63 (ఇంగ్లీషు & తెలుగు మీడియం)
* ఎస్.ఎస్.ఎల్.సి. & X స్టాండర్డు ఆల్టో బరు & మార్చి 63 (ఆరవంతో తెలుగుమీడియం)
* పి.యు.సి. (మద్రాసు) అన్ని పార్టులు

తక్కువ ఫీజులో కూడిన పోస్టలు ట్యూషను. 1961 సెప్టెంబరు ఫలితములు: 80% కావలసిన కోర్సునకు 25 న. పైసా స్టాంపుతో వివరాలకు వ్రాయండి.

ANDHRA MATRIC

(1962 సెప్టెంబరు, 1963 మార్చి)

4వ ఫారం Standard కలవారు, ఆ మేరకు చదివి నిలిచిపోయిన వారును ప్రైవేటుగా ఆంధ్రా మెట్రిక్యులేషన్ పరీక్షకు పోవచ్చును. సమక్షమున చదువుట కవకాశములేనివారు ఒక ఖరారయిన గ్యారంటీ క్రింద Postal Tuition పొందవచ్చును. పరీక్షలో జయమునకు తత్తరవాదము. హాస్టల్ వసతి కలదు. అత్యంత సమర్థులు, అనుభవనీయులునగు అధ్యాపకులు, ఆసేతుహిమాచలము వ్యాపించిన అఖండ యశస్సుతో వెలుగొందు ఆంధ్రుల అభిమానపాత్రమైనమహత్తర సంస్థ.

తరగతులు ప్రారంభమైనవి

పూర్తి వివరములకు 50 న. పై. స్టాంపుతో వ్రాయండి.

Murthy's Tutorial Institute,
LUZ, MYLAPORE, MADRAS.

ఒరిస్సా ముఖ్యమంత్రి విదేశీద్రవ్యం నిల్వలు

ప్రభుత్వం పరిశీలన చేయిస్తున్నదని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, మే 18: ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ జైజయానంద పట్నాయక్‌కు విదేశీ ద్రవ్య నిల్వలున్నాయనే ఆరోపణకు సంబంధించిన ప్రతి విషయంపై ప్రభుత్వము విచారణ జరుపుతున్నదని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో చెప్పారు. కాని ప్రస్తుత దశలో విచారణ ఏ విధంగా జరుగుచున్నదనే విషయమై చర్చకు శ్రీ దేశాయ్ నిరాకరించారు.

కలింగ ట్యూబులు కంపెనీ మాజీ డైరెక్టరు శ్రీ పట్నాయక్ నిరుడి ద్రవ్య నిబంధనలను ఉల్లంఘించారన్న ఆరోపణ దర్యాప్తులోగూర్చి శ్రీ ఎస్. ఎన్. ద్వివేది తిరిగిరుజు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా శ్రీ దేశాయ్ పై ప్రకటన చేశారు.

శ్రీ పట్నాయక్ విదేశీ ద్రవ్య నిబంధనలను పుల్లగించారన్న ఆరోపణ విషయమై దర్యాప్తు జరుగుతున్నదని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరీసిన్హా అంతకుముందు శ్రీ ద్వివేదికి చెప్పారు.

శ్రీ ద్వివేది రెండు సప్లయి కంపెనీల పేర్లు (ఒకటి లండన్ సంస్థ) పేర్కొని, ఆ కంపెనీల ఖాతాలు కూడా దర్యాప్తు జరుపవలసిన అంశాలలో చేర్చబడినవా? అని అడుగగా, ప్రభుత్వానికి యీ విషయమై సమాచారమేమి అందలేదని శ్రీమతి సిన్హా చెప్పారు.

ద్వివేది: దర్యాప్తు జరిపేందుకు యూరోప్‌కు వెళ్లిన అధికారిని ప్రభుత్వం వెనక్కు పిలిపించిందా?

దేశాయ్: అది నిజముకాదు. దర్యాప్తులు ఎలా నిర్వహించబడినది, ఏమి విచారించినదీ, పలడించడం సాధ్యం కాదు. ప్రతి విషయంపై సాధ్యమైన అన్ని విధాల విచారణ జరుపుతున్నామని సభవారికి హామీయిస్తున్నాను.

ద్వివేది: విదేశీద్రవ్యం నిబంధనల అమలువిభాగం డైరెక్టరు యీవిషయంలో తగినవివరాలు పేర్కొంచి, న్యాయస్థానానికి వెళ్లేందుకు ప్రభుత్వ అనుమతిని కోరారని, కాని ప్రభుత్వము డైరెక్టరుకు అనుమతిని నిరాకరించిందన్న విషయం వాస్తవమేనా?

దేశాయ్: అదంతా అబద్ధము.

హెమ్‌బరూవా: యూరోప్‌కు వెళ్లి విచారణలు జరిపిన అధికారి నివేదిక ఏమైనది?

దేశాయ్: విచారణ ముగిసేవరకు సభవారి ముందు ఏలాంటి నివేదికను వుంచలేము. సభ్యుని ప్రశ్నలో సూచించబడినట్లు వాకింతివరకు ఏలాంటి నివేదిక అందలేదు.

ఉపాధ్యాయులతో సమస్య చర్చలు

ఏర్పాటు పూర్తి అయినట్లు హోంమంత్రి వెల్లడి

న్యూఢిల్

మనియార్డరు తీసుకుని బ్రాంచి పోస్టుమాస్టరుకు శిక్ష

అవినీతి నిరోధంలో ప్రత్యేక పోలీసు సిబ్బంది అప్రమత్తత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 17: విశాఖపట్నం జిల్లా కింతాడాపేటపాడు బ్రాంచి పోస్టుమాస్టరు శ్రీ బి. జగన్నాథానికి అవినీతి నేరంపై హైదరాబాద్ ప్రత్యేక పోలీసు సిబ్బందివారు బనాయించిన కేసు విచారించే ప్రత్యేకజడ్జీ ఒక నెల కఠిన శిక్షను, పదిరూపాయిల జరిమానా, జరిమానా కట్టనిచో మరి పదిరోజుల కఠిన శిక్షను విధించారు. కింతాడాపేటపాడు బ్రాంచ్ డెవలప్ మెంటు ఆఫీసరు 24-2-61 న నేదీన 254-84 వసూళ్లపేరలకు మొత్తం మూడు మనియార్డర్లు చేశారు. ఈ మొత్తాన్ని చోడవరం సబ్ బ్రాంచి పోస్టాఫీసుకు పంపటానికి బదులు బ్రాంచి పోస్టుమాస్టరయిన జగన్నాథం తన స్వార్థానికి తారుమారుగా వినియోగించుకోవటమే కాక మనిఆర్డరు రసీదు పుస్తకంలోని తేదీలను కూడ దిద్దాడనీ, అయితే ఆ తరువాతి 1-3-61 6-3-61 తేదీలలో ఈ మొత్తాలను పంపించివేశాడనీ ఆరోపితమైంది.

ఈ కేసును హైదరాబాద్ శాఖకు చెందిన ప్రత్యేక పోలీసు సిబ్బంది (కేంద్ర దేశీయాంగశాఖ) వారు దర్యాప్తు చేశారు.

ప్రత్యేక పోలీసు సిబ్బందివారు బనాయించిన కేసుల ఫలితంగా అవినీతికి పాల్పడిన మరికొందరు శిక్షితులైనారు.

కోఠిందరా బాద్ లోని అసిస్టెంట్ సిగ్నల్ ఇన్స్పెక్టర్ (సెంట్రల్ రైల్వే) శ్రీ ఆర్. జి. అగ్నిహోత్రీకి న్యాయమూర్తి ఆరు నెలల కఠినశిక్ష, 50 రూపాయల జరిమానా, జరిమానా కట్టనిచో మరిపదిరోజుల కఠిన శిక్ష విధించారు. తన క్రిందపని చేస్తున్న ఇద్దరు శాశ్వత కళాసీలకు యివ్వవలసిన జీతం బకాయి రూ॥ 183-55 వసూళ్లపేరలు వారికి ఇవ్వకుండా జీతాల పుస్తకంలో తప్పుడు వ్రేలిముద్రలు సేకరించి అవి అక్కకాళాసీలవేనని దృవీకరించాడని ఈయనపై నేరారోపితమైంది.

ఒక కాంట్రాక్టరుకుండి 100 రూపాయల లంచంఅడిగి పుచ్చుకున్నందుకు పదరక్షణ శాఖ విజయవాడ శాఖలోని ఒక ఫీల్డ్ ట్రాన్సిట్ ఫోర్ మన్ కు ఉద్యోగంనుండి తొలగించారు.

పొగాకు గ్రేడులనుండి బంధం అడిగి పుచ్చుకున్నందుకూ ప్రయాణం చేయకుండా ప్రయాణపు బిల్లేలు పుచ్చుకున్నందుకు ఒక సెంట్రల్ ఎక్సైజు ఇన్స్పెక్టరు ఉద్యోగంనుండి బర్తరఫు చేశారు.

లైసెన్సులు మంజూరు చేసేటప్పుడు ఒక సెంట్రల్ ఎక్సైజు ఇన్స్పెక్టరు లంచం పుచ్చుకునే కార్యక్రమంలో సహాయపడినందుకు, పొగాకు వ్యాపారుల లైసెన్సులను పునరుద్ధరించే సందర్భంగా దరఖాస్తులు స్వీకరించేందుకు లంచం పుచ్చుకున్నందుకు, ప్రయాణం చేయకుండానే ప్రయాణం చేసినట్లు బిల్లులను తీసుకున్నందుకు ఒక సెంట్రల్ ఎక్సైజు సిపాయి నికూడ ఉద్యోగంనుండి బర్తరఫు చేశారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ రాష్ట్రపతి పదవీ విరమణకు ముందు రాజఘాట్ లోని గాంధీజీ సమాధికి పుష్పాలను సమర్పించిన దృశ్యం.

ప్రజల ప్రేమను, నాయకుల అభిమానం చూరగొన్న వ్యక్తి

శ్రీ సంజీవరెడ్డి 50 వ జన్మదినోత్సవానికి

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుని ఆశీస్సులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 17: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గోటి పాటి బ్రహ్మయ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 50 వ జన్మదినోత్సవం సందర్భంలో ఈ క్రింది సందేశాన్ని ఇచ్చారు.

"మనముఖ్యమంత్రి, అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ప్రియతమ ప్రజానాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు పుట్టినతేదీ మే 19. ఆంధ్రులు మిక్కిలిగ ఆనందించేరోజుగ రోజు. ఈయన విద్యార్థి దశనుండి జాతీయభావములు కలిగి, సామ్యవాద ప్రభావమునుగల యువజన బృందమునకు నాయకుడై అనంతపూరు జిల్లా రాజకీయ రంగమున అడుగిడి, నాటి ఆంధ్రకాంగ్రెసు అధ్యక్షుడు, శ్రీరి శేషగిరి రావు గారి పట్టాభి సీతారామయ్య పంతులుగారి ఆశీర్వచనాలకు పాత్రుడై, భావిరాయల సీమనాయకుడుగ, గురి రంపబడి, ఆంధ్ర కాంగ్రెసు కార్యదర్శిగ తన విధ్యుక్త ధర్మములను ప్రజాభీష్టములతో నిర్వర్తించుచు, ముదాసరాష్ట్ర ప్రభుత్వమంత్రిగ, వ్యవహరించుచు, ఆంధ్రప్రజల ప్రేమకు పాత్రుడయ్యెను. నాటికాంగ్రెసు రాజకీయ క్లిష్ట పరిస్థితులలో మిత్రుల కోరికపై మంత్రి పదవికి రాజీనామా ఇచ్చుట, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడై త్యాగధనుడని కీర్తింపబడుట అందరెరిగినదే. తన సహచరులగు శ్రీ కళా వెంకటరావు, శ్రీ గోపాలరెడ్డి, శ్రీ చంద్రమౌళి, శ్రీ పళ్లంరాజు, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు గారల సహచర్యములో తాను పెరిగి, వారిని పెంచి, పరస్పరము ఒకరికొకరు తోడ్పడుచు జీవనమును పరాకాష్ఠతో చేస్తూ, ఆంధ్రశతాబ్ది ప్రకాశం పంతులుగారి ప్రేమకు పాత్రుడై, వారి హారతులందుకొని, వారినే గురుదేవుడనీ, ఆంధ్రప్రభుత్వ ఉపముఖ్యమంత్రిగ తన శక్తి సామర్థ్యాలను, పరిపాలనాదక్షతను ఋజువు చేసుకొని, శ్రీ ప్రకాశం పంతులుగారి ఆశీర్వచనములతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాయకుడై ముఖ్యమంత్రిగ ఆంధ్రప్రజల ప్రేమను చూరగొన్న ప్రజానాయకుడుగ ప్రసిద్ధి కార్జించుకొనెను.

"దక్షిణాపథమున శ్రీ జాకీర్, శ్రీ నిజలింగప్ప ప్రభృతుల ఆంతరంగిక మిత్రుడై, ఉత్తర దక్షిణాలకు సేతువుగ అఖిలభారత నాయకుడుగ పండిత జవహరిలాల్ గారిచే గుర్తింపబడి, వారి ఆశీర్వచనముల సందుకొని అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులుగ ఏకగ్రీవముగ ఎన్నుకొనబడిరి.

"కాంగ్రెసు అధ్యక్షుడుగ, విధినిరాకరణము లేకుండా ఆసేతు హిమాచల పర్యంతము పర్యటించి కాంగ్రెసును పెంచి, తాను పెరిగి, గత ఎన్నికలలో కాంగ్రెసు విజయయాత్రకు సారథి అని ప్రశంసల సందుకొనెను.

"నేడు ప్రజలకోరిక మనుసరించి, అఖిలభారత ప్రధాన నాయకుని ఆదేశమును తిలదాల్చి తిరిగి మనకు ముఖ్యమంత్రియై, విశాల దృక్పథముతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వాదులనెల్ల ఒక త్రాటిపై నడిపి, ఆంధ్ర ప్రతిష్ఠను ఇనుమడింపజేయుచు, సుస్థిరమైన, శక్తి సమన్వితమైన, న్యాయ దృక్పథము గల ప్రభుత్వమును పాలించ దృఢదీక్ష వహించుట మిగుల ప్రశంసనీయము.

"1937 నుండి కాంగ్రెసు రంగములో వారికి చాలా సన్నిహిత సహచరుడుగవుండి, వారిచే "అన్నా" అని మిగుల ప్రేమచే సంబోధించబడుచున్న నేను, వారిని ఈ 50 పుట్టినరోజు పండుగకు ఆశీర్వదించుచున్నాను. ఇట్టి పుట్టినరోజు పండుగల లెక్కకు మిక్కిలి వారు చేసుకొని దేశ సౌభాగ్యమును పెంచి, అఖిలభారత ప్రజల సందడుగుగాగయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వారు లందరి తరఫున కోరుకొనుచూ, వారిని అభినందించుచున్నాను: పరత్పరుడు సరంతరము వారిని ఆశీర్వదించుచుండునుగాక.

"వచ్చే 1963 మే 19 వ తేదీ వారి పుట్టినరోజు పండుగకు, వారి విద్యార్థి దశనుండి నేటివరకు వారి జీవిత విశేషములనుగూర్చి, గుణగణములనుగూర్చి కార్యకుశలమునుగూర్చి ఆంధ్ర, ఆంధ్రేతరులలో సమగ్రమైన పంచిక (సావనీర్ ను) ప్రచురించుట అత్యావశ్యకమని భావించుచు ఆంధ్ర ప్రదేశ్ అందలితం పూనికి వహించవలసినదిగ ప్రార్థించుచున్నాను."

శ్రీ సంజీవరెడ్డి.

మంత్రుల కార్యక్రమాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 16: ఆరోగ్య సహకారాల శాఖామంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మే 18 వ తేదీన చెంచులోలయలు నుండి బయలుదేరి ముదాసు వెళ్లారు. తిరిగి 28 వ తేదీన పరిసారావ్ పేట. పత్రినపల్లిలకు వెళ్ళి 27 వ తేదీ హైదరాబాదు వస్తారు. తిరిగి 28 వ తేదీన కర్నూలుకువెళ్ళి అక్కణుంచి నోసిగికివెళ్లి, గుంటకల్ ఆలంపూర్, శ్రీశైలంలను పర్యటించి జూన్ 1 వ తేదీకల్లా హైదరాబాద్ వస్తారు.

ఆరోగ్య శాఖామంత్రి శ్రీ వి. కిరరామప్రసాద్ 17 వ తేదీన బయలుదేరి విజయవాడ వెళ్తారు. ఆయన పామర్రు, నిమ్మకూరు చేటపల్లి, మచిలీపట్నం, దాలిపర్రు, చల్లపల్లి, పెదకనపల్లి, అవనిగడ్డ ఎడలంక పర్యటిస్తారు. తిరిగి ఆయన హైదరాబాదుకు 20 వ తేదీన వస్తారు.

* * *

న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు 19 వ తేదీన వరంగలునుంచి బయలుదేరి కమలాపూర్, గుండారం, వెళ్తారు. హన్మకొండను కూడా చూసి ఆయన హైద్రాబాద్ కు 21 వేన వస్తారు.

* * *

శ్రీ అలపాటి వెంకటరామయ్య [మునిసిపాలిటీల మంత్రి] 26 వ తేదీన బయలుదేరి నెల్లూరు వెళ్తారు. తిరిగి ఆయన హైద్రాబాద్ కు 29 వ తేదీన వస్తారు.

కార్మికమంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య 21 వ తేదీన బయలుదేరి వీరారెడ్డిపల్లి వెళ్తారు. 22 వ తేదీన తిరిగి ఆయన హైద్రాబాదు వస్తారు.

ఆంధ్రలో అమితమైన మామిడిపంట

విజయవాడనుండి నెలలో 700 వాగన్ల పళ్లు: రోజూ 200 లారీల సరుకు రవాణా

విజయవాడ, మే 17: ఋతువు తప్పించివచ్చిన వర్షాలవల్ల మొదట మొదట మామిడిపూత కొంత రాలిపోయినా ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ లో మామిడిపంట అమితంగా పండవచ్చు.

కోస్తా జిల్లాలలో 15 వేల ఎకరాలలో మామిడితోటలున్నవి.

ఆంధ్ర ప్రదేశ్ లో పండే మామిడి పండ్లలో ప్రధానమైన రకాలు యివి: బనగానిపల్లి, హిమయుద్దీన్, జహాంగీర్, రసాలు, సువర్ణ రేఖ. పైనుటి మూడు రకాల కాగా కండకలిగినవిగా వుంటవి. రసాలు, సువర్ణ రేఖ మామిడి పండ్లు ఎక్కువ రసవంతముగావుంటవి. బనగానిపల్లి, హిమయుద్దీన్, జహాంగీర్ రకాల మామిడిపళ్ళు ఎక్కువగా విజయవాడనుండి ఉత్తర హిందూదేశానికి, విజయవాడ డివిజన్‌లోని రాజమండ్రి, పామర్రుకోట, తుని, అనకాపల్లి రైలు స్టేషన్లనుండి ఈశాన్య భారతానికు ఎగుమతి అవుతున్నవి.

మామిడిపళ్ళు, కాయల రవాణాకు ప్రధాన సాధనములు రైళ్లు, ఈ ఏడాది ఏప్రిల్ 15 నుండి మే 15 వ తేదీకి విజయవాడనుండి 20 స్పెషల్ సూట్సు రైళ్ళలో 700 వాగన్ల మామిడి పళ్లు ఎగుమతి చేయబడినవి. ఇవిగాక ప్రతిదినమూ దీనికి 1000 బుట్టల చొప్పున యితేకాలములో పాసెంజర్ రైళ్లతో మామిడిపళ్లు రవాణా చేయబడినవి.

మామిడిపళ్ళను రైళ్లద్వారా రవాణా చేయడానికి రైల్వే డివిజనల్ అధికారులు యీ ఏడాది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గత ఏడాది 2500 వాగన్ల మామిడిపళ్లు రవాణా చేయగా, ఈ ఏడాది 4500 వాగన్ల మామిడిపళ్లు రవాణా జరుగుతుందని భావించారు.

మామిడిపళ్ల రకాలు, (పెయ్యికి) మార్కెటుధరలు: బనగానిపల్లి-రు 75 నుండి 180; హిమయుద్దీన్, జహాంగీర్-రు 100 నుండి 150 వరకు; రసాలు-రు 50 నుండి 110 వరకు; సువర్ణరేఖ-రు 80 నుండి 100 వరకు;

మామిడిపళ్లు లారీల ద్వారాకూడా బొంబాయి, నాగపూర్, కలకత్తా, మద్రాసునగరాలకు ఎగుమతి చేయబడుతున్నవి. విజయవాడనుండి ప్రతిరోజూ 200 లారీలనిండా మామిడిపళ్లు రవాణా అవుతున్నవి.

ఊరగాయకాయలు ప్రధానంగా రాష్ట్రంలోనే వాడుకోబడుతున్నవి. ఇతర రాష్ట్రాలనుండి ఈ రకం కాయలకుకూడా మంచి గిరాకీవుంది.

సరిహద్దు అతిక్రమణ

32 మంది పాకిస్తానీల అరెస్టు

హూచ్ బీహార్ (పశ్చిమ బెంగాలు), మే 17: అధికారయుక్తమైన అనుమతి పత్రాలు లేకుండా భారతి సరిహద్దులలోకి ప్రవేశించినందున 32 పాకిస్తాను పౌరులను పైనిక గస్తీవారు ప్రాంతంలో అయా చోట్లలో పోలీసులు అరెస్టుచేశారు.

ఇందులో ఐదుగురిని విచారించి ఆరేసి రోజులు కఠినశిక్షలు వేశారు. మిగతావారిని విచారించవలసి వున్నది.

అమెరికానుంచి 13 కోట్ల రూపాయల పత్తి క్రయం

వాషింగ్టన్, మే 18: భారత దేశానికి 282 లక్షల డాలర్లు ఖరీదుచేసే పత్తిని అమ్ముతున్నట్లు అమెరికా వ్యవసాయశాఖ రాత్రి ప్రకటించింది. ఈక్రయం తాలూకు పైకాన్ని భారత దేశం రూపాయలలో చెల్లిస్తుంది. రూపాయలలో ఈమొత్తం 13. 4 కోట్లు.

ఇందుకు సంబంధించి రెండుదేశాల మధ్య ఒక ఒప్పందం నిన్న ఢిల్లీలో చేసుకోబడింది. పి. ఎల్. 480 క్రింద భారతదేశానికి సరఫరాఅయే ఈపత్తి మొత్తం 2. 2 లక్షలబేళ్ళ రవాణా మూడు వారాలలో ప్రారంభమవుతుందని తెలిసింది.

ఢిల్లీలో చేసుకోబడిన ఒప్పందంపై భారతదేశం తరఫున ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా, అమెరికా తరఫున రాయబారి శ్రీ జాన్ గాల్ బ్రెయిత్ సంతకాలు చేశారు.

భారతదేశం సూడాన్‌నుంచి 2 లక్షల బేళ్ళ పత్తిని కొనగలదనీ, దానికి బదులుగా సూడాన్ భారతదేశం నుంచి బట్టలుగానీ, ఇతర సరుకులుగానీ కొనుక్కోవాలనీ భారత ప్రభుత్వాధికారులు ప్రస్తుతం ఢిల్లీలోవున్న సూడాన్ అధికారులకు తెలిపినట్లు తెలిసింది. సూడాన్ అధికారులు దీనికి అంత సుముఖంగా వున్నట్లు కనిపించలేదట.

ఖాట్మండూ, మే 15: పడమటి నేపాల్ లోని సుర్కుత్ హిమాలయ శ్రేణిలోగల పర్వతాగ్రే శిఖరమీదికి జపాన్ బృందం ఒకటి ఈనెల 8 వ తేదీన చేరగలిగినట్లు నేడువార్త వచ్చింది. ఈశిఖరం ఎత్తు 22, 212 అడుగులు.

జపాన్‌లోని నిహాన్ విశ్వవిద్యాలయం ప్రొఫెసరుతో శ్రీ ఎస్. ఇషిజకా నాయకత్వాన ఈబృందం ఇక ఇదేశ్రేణిలో 23 వేల అడుగుల ఎత్తువున్న టోంగీ శిఖరంమీదికి వెళ్ళేందుకు ప్రయత్నిస్తుందట.

శంకరజయంతి

పలుచోట్ల సభలు

రాజంపేట, మే 17: కంపలిలో శ్రీ శంకరజయంతి మహోత్సవాలలో ఈనెల 13 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు జరుగు శ్రీ శంకర జయంతి వారి జయంతి ఉత్సవములు వైభవంగా జరిగినవి. కార్యక్రమములు 7 నుండి 11 వరకు జరిగినవి. శ్రీ శంకర విజయం, శివపరమేశ్వర వారాధనం, సుబ్రహ్మణ్య పూర్వక విశేషపూజ, గ్రంథపఠనం, వేదపారాయణ జరిగినవి. శ్రీ శుభకృత్ సంవత్సర పూర్వక శ్రీ లలితా సహస్రనామ పూర్వక జరిగినవి. శ్రీ బోయూరు వాసుదేవ శాస్త్రి పతిగారు పాల్గొంటారు. శ్రీ శంకర విజయం పురాణము చెప్పారు. రెండు పూటలా భక్తులకు ప్రసాదములు పంచిపెట్టారు. 15 వ తేదీ రాత్రి వేద సభల పూర్వకంగా శ్రీ శంకరుల వారి చిత్రపటముతో పురవీధుల గుండా ఊరేగింపు చేశారు.

నర్సారావుపేట

పౌనిక శంకర మఠములో యీ నెల 8 వ తేదీన శ్రీ ఆదిశంకరుల జయంతి నిధిగా జరుపబడినది. ఈ సందర్భమున సహస్రనామ పూర్వక, పూజా, శ్రీ శంకర స్వాముల వారి జీవిత విశేషములు గూర్చిన ఉపన్యాసములు జరిగినవి. (స్వ. వి.)

లత్తవరం

శ్రీ శంకరానందగిరి స్వాములవారి అధ్వర్యమున శ్రీ శంకర జయంతి మహోత్సవము వైశాఖ శుద్ధ పాడ్యమినుండి ఈ నెల 14 వ తేదీవరకు వైభవముగా జరిగినవి. 14 వ తేదీన శ్రీ శంకరుల ఛాయాచిత్ర మహోత్సవము జరిపారు.

'విజయనగరదర్శిని' ఆవిష్కరణ

విజయనగరం, మే 17: ఇటీవల స్థానిక వాణీప్రెస్ కార్యాలయంలో శ్రీ పసుమర్తి పరిభద్రస్వామి అధ్యక్షతన 'విజయనగరదర్శిని' అనే గ్రంథాన్ని సంపాదకులు కళాశాలాధ్యక్షులు శ్రీ పసుపర్తి వెంకటరావు ఆవిష్కరించారు. విజయనగరం పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ అప్పసాని అప్పన్న కొత్త గ్రంథ ప్రతిని బహూకరించారు. శ్రీ దవళ వెంకట లక్ష్మీనారాయణగారి వేద ప్రవచనంతో సభ ప్రారంభమైనది. గ్రంథ సంపాదకులలో ఒకరైన శ్రీ సురజాడ సూర్యనారాయణమూర్తి స్వాగతం చెప్పారు. ద్వితీయ సంపాదకులు శ్రీ జయంతి కామేశ్వరరావు గ్రంథ ముద్రణకు తోడ్పడినవారి కృతజ్ఞత తెల్పారు. శ్రీ జయంతి కామేశ్వరరావు వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

రాష్ట్రవార్తలు

బజ్జారి రాఘవ స్మారక దినం

అవంతిపురం, మే 17: పౌనిక లలిత కళా పరిషత్ వారు, అభ్యుదయ కళా సమితివారు కలసియీ నెల 12 వ తేదీన యిర్కిపాడు కళాప్రపూర్ణ టి. రాఘవ గారి స్మారకదినము జరిపారు.

జిల్లాకలెక్టరు శ్రీ టి. శాలకృష్ణన్ గారు రాఘవ చిత్రపటాన్ని ఆవిష్కరించి, వారి కళాప్రతిభను వివరించారు. నాటక కళలో బజ్జారి రాఘవ గారు చూపిన ప్రతిభా విశిష్టతనుగూర్చి వ్యవస్థాపకులు శ్రీ కల్లూరు సుబ్బారావు, పి. వెంకటాచలం, కె. వి. సుబ్బారావు గార్లు ఉపన్యసించారు: రాఘవ చిత్రపటమును వ్రాసినవారికి ఉచిత పారితోషికము సమర్పించారు. శ్రీ పి. ఎస్. శర్మ వందన సమర్పణచేశారు. (స్వ. వి.)

'గాదాల' కేంద్ర ప్రాథమిక ఉపాధ్యాయ సమావేశం

రాజమండ్రి, మే 15: కోరుకొండ పంచాయితీ సమితిలో మాదవంగా నిర్వహించుచుండిన గాదాలకేంద్ర ప్రాథమికోపాధ్యాయ సమావేశము యీ నెల 7వ తేదీ సమితి అధ్యక్షుడు శ్రీ ఉల్లి సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఉపాధ్యాయులు పంచాయితీల అధ్యక్షులు, తదితర ప్రముఖులు సుమారు 400 మంది పాల్గొన్నారు.

శ్రీ పూసల గోవిందరావు స్వాగతంచెప్పారు. కోరుకొండ సమితి వికాశాధికారి శ్రీ డి. బసవరాజు సమావేశాన్ని ప్రారంభించారు. కేంద్ర ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ తులసి కృష్ణమూర్తి, సర్వశ్రీ అవసరాల కామరాజు పంతులు, డా॥ పి. సత్యనారాయణ వర్యులు, ఆకొండి లక్ష్మీ భాస్కరరావుగార్లు ప్రసంగించారు. ఉపాధ్యాయులు తమకేమైనా యిబ్బందులుంటే సమితి అధ్యక్ష నిర్వాహకాధికార్ల సహకారంతో పరిష్కరించుకోవాలని, విద్యలో అక్షరాభ్యాసం చేయుటవల్ల ప్రయోజనం అత్రద్ధచేయరాదని సంపాదకులు యిచ్చారు. కార్యదర్శి శ్రీ తులసి కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

'అపర [illegible]' కృతి [illegible]

తణుకు, [illegible] పాఠశాలలో [illegible] శ్రీ [illegible] కోదండరామయ్య ఆధ్వర్యమున జరిగిన సభలో శ్రీ ఏలూరి పాటి అనంతరామయ్య వారు రచించిన 'అపరభీష్ముడు' అను గద్య గ్రంథాన్ని పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ అల్లూరి బాబ్జీ సీతారామరాజు ఆవిష్కరించారు. పాఠకులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ కర్రి పుల్లయ్యశాస్త్రి స్వాగతం చెప్పారు. శ్రీ దేవరకొండ బాలగంగాధర తిలక్ కృతిని ప్రశంసించారు. శ్రీ బాపినీడు పద్మజానికి సముచిత సమాధాన మొసంగారు. శ్రీ మధిరభాషామూర్తి వందన సమర్పణచేశారు. (స్వ. వి.)

విజ్ఞాన సర్వస్వం

బెంగుళూరు, మే 14: సాంఘిక సంక్షేమసంఘం కార్యకలాపాలు తేటగృహసేవగా మార్చు పొందాయని కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘాధ్యక్షురాలు, శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ డిక్కడ పత్రికా ప్రతినిధులకు చెప్పి వెల్లడి చేశారు.

అర్థికాభివృద్ధి కార్యక్రమాన్ని కూడా సాంఘిక సంక్షేమ కార్యక్రమాలతో జత చేయటానికి సంఘం నిర్ణయించుకున్నదని వారు తెల్పారు.

అమెరికా పద్ధతిలో ఒక సాంఘిక సంక్షేమ విజ్ఞాన సర్వస్వాన్ని తయారు చేయటానికి సంఘం నిర్ణయించుకున్నది. ప్రణాళికా సంఘంతోరికార్డు ఈ నిర్ణయంతీసుకోబడిందనివారు చెప్పారు.

తృతీయ ప్రణాళికలో సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు రు 31 కోట్లు మంజూరు చేయబడ్డాయి, అందులో ప్రత్యేకంగా శిశుసంక్షేమ పథకాలకు రు 8 కోట్లు కేటాయింపబడ్డాయి. స్వచ్ఛందసంస్థల విశాలాలను కూడా కలుపుకుంటే సాంఘిక సంక్షేమ కార్యకలాపాలకు మొత్తం రు 45 కోట్లు వున్నాయని శ్రీమతి దుర్గాబాయ్ తెల్పారు.

శ్రీ రంగనాథ యాత్రా స్పెషల్

50 రోజులు - సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర

కాశీ, బదరి, కాశ్మీరు, జయపూరు, అజ్మీరులతో సహా

6-6-62 తేది నెల్లూరు నుండి బయలుదేరును

3 వ తరగతి రైల్వే టికెట్టు మీటర్ గేజ్ చార్జీలు

భోజనం, కాఫీ, ఫలహారములతో సహా రూ. 375/-

టూరిస్టు క్యారేజియందు ప్రయాణము భాగ్య సుఖముగా వుండును.

బంటుగరి, ప్లాన్ పుగదులు, విశాలమైన బల్లలు, గల స్పెషల్ క్యారేజి.

వివరములకు :- కె. కన్నయ్య, 21/352, దాదివారి వీధి, నెల్లూరు

SWASTIK

మద్రాసు సర్కస్ చరిత్రలో ఎన్నడూ కనీ వినీ ఎరుగని అద్భుత వింతలు .....

పూర్వం ఎన్నడూ లేని కార్యక్రమము

పూర్తిగా సరికొత్త విద్దెలతో!



జెమినీ సర్కస్

ఆసియాలో ఎన్నడూ లేని గొప్ప ప్రదర్శనం

మద్రాసు - ఎస్.ఐ.ఎ.ఎ. మైదానంలో

4-6-1962 తేదీన ప్రారంభింపబడును

200 భారతీయులు, విదేశీయులతో ప్రపంచ ప్రఖ్యాతినొందిన ఆకర్షించే అందమైన యువతులు మరియు విఖ్యాతినొందిన పురుషులతో యింకా ప్రపంచంలో నలుమూలలనుండి దిగుమతి కాబడి బ్రహ్మాండమైన శిక్షణ ఇవ్వబడి సంచరించు జాతో 100 కు పైగా జంతువులు గలవు.

మనస్సును చలింపజేయు క్రొత్త విద్దెలు చేర్చించుటలోను మరియు చూపుటలోను గ్యారంటీ యివ్వబడును.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703.

మహిళా సంక్షేమ కార్యక్రమాలు

స్త్రీలకు మంత్రి నరసింహారావు సలహా

హైదరాబాద్, మే 16: స్వయంకృషి మీద ఆధారపడే విధంగా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించుకోవలసిందిగా సమావారశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు స్త్రీలకు సలహా ఇచ్చారు.

ఆజంపురాలో గత శనివారం పారిశ్రామిక సహకార సంఘపు కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడింది.

సమావేశానికి అధ్యక్షత వహించిన మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఆర్. కాంతి మద్రాసులో పలే సాంఘిక కార్యకలాపాలను సమన్వయపరిచే కేంద్ర వ్యవస్థ నొకదానిని ఏర్పాటుచేసే నూతన పథకం రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నదని చెప్పి వెల్లడిచేశారు.

ఈసహకారసంఘంలో ప్రస్తుతం 38 మంది పనిచేస్తున్నారని వారికి నెలకు కనీస వేతనం రు 52 లభిస్తున్నదని ఇటీవల బోనసు పథకం కూడా ప్రవేశపెట్టబడిందని సంఘం మైసూరువిభాగం అధ్యక్షురాలు శ్రీమతి సుధాదేవి రెడ్డి తమ స్వాగతోపన్యాసంలో పేర్కొన్నారు.

భారతదేశంలో ప్రజాస్వామ్యం

వెంకట్రామన్ సూచన

కోయంబత్తూరు, మే 18: ప్రజాస్వామ్యం సమర్థవంతముగా పనిచేయాలంటే రెండేరెండుపార్టీలు ఉండాలని, అరెంటికీ లేదాకూడా సాధ్యమైనంత తక్కువగా వుండాలనీ, పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ చేశారు.

కాపరపరిషత్ సభ్యులుగా మరల ఎన్నికైన డా॥ టి. వి. శివానందమును అభినందించుటకు జరిగిన విందు సమావేశములో మాటాడుతూ శ్రీ వెంకట్రామన్ ద్వంద్వపార్టీ విధానము అమలులోవున్న ఇంగ్లండు అమెరికాలలో ప్రజాస్వామ్య నిర్వహణతీరును వివరించారు. మనదేశములో అధికారపక్షము ఆనేకపార్టీల విమర్శలను ఎదుర్కొనవలసి వస్తోందన్నారు.